# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి : కలెక్టర్ బి. సత్య ప్రసాద్



16లో



కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 08, మార్చి 2026 | 16 పేజీలు



## తహసీల్దార్ ఆస్తులపై

# ఏసీబీ సోదాలు

### రూ. 4 కోట్ల అక్రమాస్తుల గుర్తింపు..!

2లో

కరీంనగర్ కార్పొరేషన్,ప్రభాత వార్త: ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలతో సిద్దిపేట జిల్లా గజ్వేల్ తహసీల్దార్ కామటం శ్రవణ్ కుమార్ చిక్కుల్లో పడ్డారు. శనివారం కరీంనగర్ ఏసీబీ అధికారులు నిర్వహించిన ఆకస్మిక సోదాల్లో భారీ ఎత్తున అక్రమాస్తులు వెలుగు చూసినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.. ఈ మేరకు అధికారులు ఆయనపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు.



2లో

# రేవంత్ రెడ్డి అంటేనే విధ్వంసం

రైతులకు సకాలంలో సాగునీరు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం

బూతుల మీద ఉన్న ధ్యాస రైతుల మీద లేదు

1,65,000 ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కెసిఆర్‌ది

ఎండిన పొలాల పరిశీలన మాజీ మంత్రి హరీష్ రావు

చొప్పదండి / గంగాధర ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటేనే విధ్వంసం అని ప్రజా సంక్షేమం మీద రైతుల మీద ఆయనకు పట్టింపు లేదని రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు ఈ మేరకు కరీంనగర్ జిల్లా గంగాధర మండల పరిధిలోని గోపాలరావుపల్లి లో ఆయన ఎండిపోయిన పంటలను పరిశీలించి వరద కాలువను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు రైతులు వారితో మాట్లాడుతూ నీళ్లు లేక పంటల ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## వనాన్ని వదిలి..
## ఆయుధాలు విడిచి..

# 130 మంది మావోయిస్టుల లొంగుబాటు..

### ఎర్ర.. ఎర్ర దారుల్లో.. ఎర్రాని దారుల్లో.. నాడు ఎదిరించి పోరాడిరమ్మ.. నేడు జనంలోనే కలిసిపోయిరమ్మ.. శాంతికి తెలంగాణలో పెద్దపీట.. సిఎం రేవంత్‌రెడ్డి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: అసలే ఎండకాలం.. ఆపై దండకారణ్యంలో ఆకులు రాల్చేకాలం.. ఇది మావోయిస్టులకు ప్రతియేట కరువుకాలం.. గత కొద్ది రోజులుగా దండకారణ్యంలో చెట్ల నుండి ఆకులు రాలిపోతున్న శబ్దాలే వినిపిస్తున్నాయి. తుపాకుల తూటాల శబ్దాలు కనుమరుగయ్యాయి. ఇప్పుడు అరణ్యంలో పక్షుల కిలకిల రాగాలు.. క్రూరజంతువులు అరుపులు.. రాలిపోతున్న ఎండుటాకుల శబ్దాలు కొద్దొగొప్పొ వాగుల్లో.. వంకల్లో.. సెలయేరుల్లో... జాలువారిపోతున్న జలాల శబ్దాలు.. వాగుల వెంట పశుపక్షాతులు తప్ప.. నీటి కోసం వచ్చేవారు కానీ, ఆ నీటిలో స్నానాలు చేసేవారు కానీ, దండకారణ్యాలలో ఆ దృశ్యాలు కనుమరుగైపోయాయి.



10లో



## కక్షిదారులకు సత్వర న్యాయం సౌలభ్యాలు

అన్ని వసతులతో నూతన కోర్టు భవన సముదాయం

ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరిష్ కుమార్ సింగ్

జిల్లా కేంద్రంలో నూతన కోర్టు బిల్డింగ్ ,నిర్మాణానికి భూమి పూజ

వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేసిన ప్రధాన న్యాయమూర్తి

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త కక్షిదారులకు సత్వర న్యాయం అందించేందుకు అన్ని వసతులతో నూతన కోర్టు భవన సముదాయాలు నిర్మిస్తున్నామని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరిష్ కుమార్ సింగ్ తెలిపారు. సిరిసిల్లలో సుమారు 5 ఎకరాల విస్తీర్ణంలో రూ.81 కోట్ల 60 లక్షల వ్యయంతో 12 రకాల న్యాయస్థానాలు సెల్లార్తో పాటు టెన్ ప్లస్ టు శైలిలో నిర్మాణానికి శనివారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.

2లో

## కక్షిదారులకు సత్వర న్యాయం సౌలభ్యాలు

**అన్ని వసతులతో నూతన కోర్టు భవన సముదాయం**

**ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరిష్ కుమార్ సింగ్**

**జిల్లా కేంద్రంలో నూతన కోర్టు బిల్డింగ్ ,నిర్మాణానికి భూమి పూజ**

**వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేసిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, హాజరైన హైకోర్టు న్యాయ మూర్తులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, కలెక్టర్, ఎస్పీ**

**సిరిసిల్ల బ్యూరో , మార్చి 07, ప్రభాతవార్త** కక్షిదారులకు సత్వర న్యాయం అందించేందుకు అన్ని వసతులతో నూతన కోర్టు భవన సముదాయాలు నిర్మిస్తున్నామని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరిష్ కుమార్ సింగ్ తెలిపారు. సిరిసిల్లలో సుమారు 5 ఎకరాల విస్తీర్ణంలో రూ.81 కోట్ల 60 లక్షల వ్యయంతో 12 రకాల న్యాయస్థానాలు సెల్లార్తోపాటు టెన్ ప్లస్ టు శైలిలో నిర్మాణానికి శనివారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించగా, రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరిష్ కుమార్ సింగ్ వర్చువల్ విధానంలో శంకుస్థాపన లో పాల్గొనగా, సిరిసిల్లలో హైకోర్టు న్యాయమూర్తి కం జిల్లా కోర్టు పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ తుకారాంజీ, జస్టిస్ కె లక్ష్మణ్, జస్టిస్ విజయసేన్ రెడ్డి, జస్టిస్ నందికొండ నర్సింగరావు, జస్టిస్ ఇవి వేణుగోపాల్, జస్టిస్ పుల్లా కార్తీక్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పీ నీరజ, కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్వ మత ప్రార్థనలు చేసి.. శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వర్చువల్ విధానంలో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరిష్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణకు కృషి చేయాలన్నారు. నూతన కోర్టు భవన సముదాయం అన్ని కోర్టుల నిర్వహణకు సరిపోయే విధంగా ఉంటుందని వెల్లడించారు. నూతన కోర్టులో మౌలిక వసతులతోపాటు తగినంత సిబ్బంది ఉండాలని సూచించారు. సిరిసిల్ల జిల్లాకు భౌగోళికంగా, పరిపాలన పరంగా ప్రాముఖ్యత ఉందని, వ్యవసాయం జీవనోపాధితో అభివృద్ధి చెందుతున్న జిల్లా అని పేర్కొన్నారు. ఇక్కడ చేనేత పరిశ్రమ ఎంతో ప్రసిద్ధి పొందింది అని పేర్కొన్నారు. నూతన కోర్టు భవన సముదాయంతో కోర్టు కు వచ్చే కక్షి దారులకు సత్వర న్యాయం లభించాలని, ఈ దిశగా న్యాయవాదులు, న్యాయ మూర్తులు సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. జిల్లా కోర్టులో 13 వేల కేసులు పైగా కేసులు పెండింగ్ లో నున్నట్లు తెలిపారు. పెండింగ్ కేస్ ల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని, సంబంధిత అధికారులు సమన్వయముతో పని చేయాలని ఆదేశించారు.న్యాయవ్యవస్థపై విశ్వాసం మరింత బలోపేతంఈ నూతన కోర్టు భవన నిర్మాణం ప్రజల్లో న్యాయవ్యవస్థపై విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే కొత్త అధ్యాయానికి నాందిగా నిలుస్తుందని హైకోర్టు న్యాయమూర్తి కం జిల్లా కోర్టు పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ తుకారాంజీ పేర్కొన్నారు. రాజ్యాంగం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రతి పౌరుడికి సామాజిక న్యాయం అందేలా న్యాయవ్యవస్థ పని చేయాలన్నారు. ప్రతి పౌరుడు న్యాయస్థానాన్ని ఆశతో, నమ్మకంతో ఆశ్రయించేలా వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. నూతన కోర్టు భవనం నిర్మాణం ద్వారా మౌలిక సదుపాయాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ప్రజలకు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందేలా అవకాశం ఏర్పడుతుందని వివరించారు. ఇది కేవలం ఒక భవనం మాత్రమే కాకుండా రాజ్యాంగ విలువలను కాపాడే న్యాయవ్యవస్థకు ఉన్న నిబద్ధతకు ప్రతీకగా నిలుస్తుందని చెప్పారు. నిష్పక్షపాతం.. నైతిక విలువలు కాపాడడం అత్యంత ముఖ్యమని ఆ దిశగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక న్యాయం, న్యాయ పరిపాలన, సమానత్వం, నాణ్యమైన న్యాయ సేవలు అందేలా న్యాయమూర్తులు, న్యాయవాదులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బార్ సభ్యులు సత్యాన్ని వెలికితీసే బాధ్యతతో పని చేస్తూ ప్రజలకు న్యాయం అందేలా అంకితభావంతో ముందుకు సాగాలని సూచించారు.

**సిరిసిల్ల జిల్లా సంపదకు కేంద్రం, చరిత్రకు నిలయం**

రాజన్న సిరిసిల్ల జిల్లా చరిత్ర, సంస్కృతి, పరిశ్రమలతో ప్రసిద్ధి పొందిన ప్రాంతం అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పీ నీరజ పేర్కొన్నారు పెద్ద టెక్స్టైల్ పవర్ లామ్ కేంద్రంగా ఎదిగి వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్నదని చెప్పారు. సిరిసిల్లను పవర్లూమ్ నగరంగా కూడా పిలుస్తారనీ. ఇక్కడ వేలాది మంది నేత కార్మికులు పగలు రాత్రి శ్రమించి దేశవ్యాప్తంగా పేరు పొందిన వస్త్రాలను తయారు చేస్తున్నారని తెలిపారు.సిరిసిల్లలో ఉన్న వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం దేశంలో ప్రసిద్ధి చెందిన ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు ఇక్కడికి వచ్చి స్వామివారిని దర్శించుకుంటారనీ. ఈ ఆలయం ఈ ప్రాంతానికి చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను తెచ్చిపెట్టిందనీ తెలిపారు. సిరిసిల్ల జిల్లా ప్రత్యేకతల్లో నేత కార్మికుల పాత్ర ఎంతో గొప్పదన్నారు. ఇక్కడి నేత కార్మికులు తయారు చేసే చీరలు, పాఠశాల విద్యార్థుల యూనిఫామ్‌లు, ఇతర వస్త్రాలు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాయని, వేలాది కుటుంబాలు ఈ టెక్స్టైల్ పరిశ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయని చెప్పారు.అందుకే సిరిసిల్లను చరిత్ర, ఆధ్యాత్మికత, పరిశ్రమలు కలిసిన సంపద నగరంగా పేర్కొంటారని గుర్తు చేశారు. తెలంగాణలో అభివృద్ధి, సంస్కృతి, కార్మికుల కృషికి ప్రతీకగా నిలిచిన సిరిసిల్ల ఒక ముఖ్యమైన జిల్లాగా ప్రఖ్యాతిగాంచిందని పేర్కొన్నారు. ల్యాప్ టాప్ లు పంపిణీ.. జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో దివ్యాంగ డిగ్రీ, ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ల్యాప్ టాప్ లు, దివ్యాంగులకు బ్యాటరీ వీల్ చైర్లు, ఎంపవర్ కార్ట్ లు హై కోర్టు న్యాయమూర్తులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, కలెక్టర్, ఎస్పీతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారుల, విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఇచ్చారు.

**హైకోర్టు న్యాయమూర్తులకు సన్మానం**

అనంతరం హై కోర్టు న్యాయమూర్తులను జిల్లా కోర్టులు, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాధ్యులు, జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, ఒకటవ అదనపు జిల్లా జడ్జి బి.పుష్పలత, పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్, సీనియర్ సివిల్ జడ్జి, సిరిసిల్ల కమ్ ఎఫ్ ఎ సి కార్యదర్శి, డి ఎస్ ఎల్ ఏ పి.లక్ష్మణాచారి, సీనియర్ సివిల్ జడ్జి, వేములవాడ అజయ్ కుమార్ జాదవ్, ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి .ప్రవీణ్, వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి, సిరిసిల్ల అదనపు జూనియర్ సివిల్ జడ్జిలు కావేటి సృజన, గడ్డం మేఘన, సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు, వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, డీఎస్పీ నాగేంద్రచారి, తహసీల్దార్ మహేష్ కుమార్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, గవర్నమెంట్ ప్లీడర్స్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు తదితరులు పాల్గొన్నారు.

### తహసీల్దార్ ఆస్తులపై

# ఏసీబీ సోదాలు

## రూ. 4 కోట్ల అక్రమాస్తుల గుర్తింపు..!

**కరీంనగర్ కార్పొరేషన్,ప్రభాత వార్త:** ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలతో సిద్దిపేట జిల్లా గజ్వేల్ తహసీల్దార్ కామటం శ్రవణ్ కుమార్ చిక్కుల్లో పడ్డారు. శనివారం కరీంనగర్ ఏసీబీ అధికారులు నిర్వహించిన ఆకస్మిక సోదాల్లో భారీ ఎత్తున అక్రమాస్తులు వెలుగుచూసినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.. ఈ మేరకు అధికారులు ఆయనపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు.

**కుప్పలుతెప్పలుగా స్థిరాస్తులు:**

తహసీల్దార్ శ్రవణ్ కుమార్ తన సర్వీసు కాలంలో అధికార దుర్వినియోగానికి పాల్పడి, అక్రమ మార్గాల్లో భారీగా ఆస్తులు కూడబెట్టినట్లు ఏసీబీ ప్రాథమిక విచారణలో తేల్చిందనీ అధికారులు తెలిపారు.కరీంనగర్ లో నిర్వహించిన సోదాల్లో లభించిన కీలక పత్రాలు, ఆస్తుల వివరాలు ఏసీబీ అధికారులు వెల్లడించారు.కరీంనగర్ పట్టణంలో 2 స్వంత ఇళ్లు, ఒక అపార్ట్‌మెంట్ (6 ఫ్లాట్లు), 4 ఖాళీ ప్లాట్లు ఉన్నాయి.వాటి డాక్యుమెంట్ విలువ సుమారు రూ. 2,47,33,540 ఉంటుందన్నారు. 30 లక్షల విలువైన ఫోర్ వీలర్, రూ. 1.60 లక్షల విలువైన రెండు ద్విచక్ర వాహనాలు ఉన్నట్లు తెలిపారు. రూ. 11.90 లక్షల నగదు, రూ. 4.20 లక్షల విలువైన బంగారు ఆభరణాలు తనిఖీల్లో దొరికినట్లు తెలిపారు. సుమారు రూ. 15.66 లక్షల విలువైన విలాసవంతమైన వస్తువులు గుర్తించినట్లు పేర్కొన్నారు.పత్రాల ప్రకారం ఆస్తుల విలువ రూ.4 కోట్లుగా ఉన్నప్పటికీ, బహిరంగ మార్కెట్ ధర ప్రకారం వాటి విలువ మరింత పెరిగే అవకాశం ఉందని ఏసీబీ అధికారులు అంచనా వేస్తున్నారు.

**అరెస్ట్ రిమాండ్:**

అక్రమ సంపాదనకు పాల్పడినందుకు శ్రవణ్ కుమార్‌ను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకుని, జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.ఈ కేసులో మరింత లోతైన విచారణలు కొనసాగుతున్నాయని ఏసీబీ డీఎస్పీ తెలిపారు. ఈ విషయంపై వార్త ప్రతినిధి ఏసీబీ డీఎస్పీని సంప్రదించి బ్యాంక్ లాకర్ తనిఖీల గురించి అడుగగా సుమారు 60 తులాల బంగారం ఉన్నట్లు తెలిపారు.పూర్తి విచారణ అనంతరం ఆ వివరాలు వెల్లడిస్తామని చెప్పుకొచ్చారు...





## రేవంత్ రెడ్డి అంటేనే విధ్వంసం

**రైతులకు సకాలంలో సాగునీరు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం**

**బూతుల మీద ఉన్న ధ్యాస రైతుల మీద లేదు**

**1,65,000 ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కెసిఆర్‌ది**

**ఎండిన పొలాల పరిశీలన మాజీ మంత్రి హరీష్ రావు**

**చొప్పదండి/గంగాధర ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటేనే విధ్వంసం అని ప్రజా సంక్షేమం మీద రైతుల మీద ఆయనకు పట్టింపు లేదని రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు ఈ మేరకు కరీంనగర్ జిల్లా గంగాధర మండల పరిధిలోని గోపాలరావుపల్లి లో ఆయన ఎండిపోయిన పంటలను పరిశీలించి వరద కాలువను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు రైతులు వారితో మాట్లాడుతూ నీళ్లు లేక పంటల ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ యావత్ తెలంగాణలో ఇదే పరిస్థితి ఉందని పేర్కొన్నారు రెండేళ్ల మూడు నెలలు పూర్తి అయి కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వచ్చి అభివృద్ధి చేసింది ఏమీ లేదన్నారు అంత విధ్వంసమే నని హైడ్రా పేరుతో హైదరాబాదులో విధ్వంసం రేవంత్ రెడ్డి అంటేనే విధ్వంసం అని ధ్వజమెత్తారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ కేసీఆర్ అయితే విధ్వంసానికి రేవంత్ రెడ్డి కేరాఫ్ అడ్రస్ అని అన్నారు. రేవంత్ రెడ్డి కర్ణుడు అని చెప్పుకుంటున్నాడు అని కానీ కర్ణుడు కాదు క్రూరుడు అని ఆరోపించారు. తెలంగాణ ప్రజల గుండెల మీద తన్నిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని తెలిపారు రైతులకు 24 గంటల కరెంటు ఇచ్చి వ్యవసాయాన్ని పండగ చేసిన వ్యక్తి కెసిఆర్ అని పేర్కొన్నారు. రైతులకు సకాలంలో నీరు ఇవ్వక పంటలను ఎండిపోయే పరిస్థితికి తెచ్చిన వ్యక్తి రేవంత్ రెడ్డి కారణమన్నారు.కేసీఆర్ మీద నిందలు వేసుకుంటూ కాలం గడుపుడు తప్ప తెలంగాణ ప్రజలకు చేసింది ఏమీ లేదు అని అన్నారు. రేవంత్ రెడ్డికి బూతుల మీద ఉన్న ధ్యాస రైతుల మీద లేదు అని అన్నారు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక సంవత్సరంలో 119 గురుకులాలు ఏర్పాటు చేసిన వ్యక్తి కెసిఆర్ అని తెలిపారు విద్యారంగాన్ని ప్రోత్సహించారని అన్నారు ఏకధాటిగా 119 గురుకులాలను ప్రారంభోత్సవం చేసి విద్యారంగానికి పెద్దపీట వేశారని పేర్కొన్నారు. కేసిఆర్ ప్రభుత్వంలో లక్ష అరవై 5 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కేసీఆర్ దక్కుతుందన్నారు.. రేవంత్ రెడ్డి కోతలు పెట్టుడు రైతు బంధు ఎదగొట్టుడు ఇచ్చిన హామీలు ఎగగొట్టుడుతప్ప వేరే చేసింది ఏం లేదని అన్నారు ప్రజా పాలన పేరుతో99 రోజుల ప్రోగ్రామ్ అని పెట్టి వారి దగ్గర దరఖాస్తులు తీసుకుంటామని ప్రజలను మభ్యపెడుతూ మోసం చేస్తున్నాడు అనిఆరోపించారు. ఇంతకుముందు ప్రజా పాలన లో ఇచ్చిన దరఖాస్తులు అటుకెక్కినవి అందాల పోటీకి ఫుట్బాల్ ఆటకు పైసలు ఉంటాయి కానీ రైతుబంధుకు పైసలు ఉండవా అని ప్రశ్నించారు. కమిషన్ల కోసం కాంట్రాక్టర్లకు బిల్లులు పాస్ చేస్తున్నాడు అని అన్నారు అన్ని వర్గాలను మోసం చేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి అన్నారు కెసిఆర్ ప్రభుత్వంలో మొదటి ఏజెండా వ్యవసాయమేనని అన్నారు. రేవంత్ రెడ్డి రైతులకు సకాలంలో నీళ్లు ఇచ్చి పంటలను కాపాడలని కోరారు అన్నదాతలు తిరుగుబాటు చేస్తారని హెచ్చరించారు అన్నదాతల కండగా బిఆర్ఎస్ ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాజీ చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ తో పాటు పలువురు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు



# గ్రామాభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలి

కలెక్టర్ బి. సత్య ప్రసాద్



**కొడిమ్యాల, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ శనివారం పరిశీలించారు. కొడిమ్యాల మండల కేంద్రం, దమ్మాయపేట గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా చేపడుతున్న పనులపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు, గ్రామపంచాయతీ భవనం, అంగన్‌వాడీ కేంద్ర భవనం వంటి అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన కలెక్టర్ పనులు నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు ప్రభుత్వం కల్పిస్తున్న గృహ నిర్మాణ పథకం ప్రయోజనం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలోని డ్రైనేజీ వ్యవస్థను కూడా పరిశీలించిన ఆయన పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు తెలిపారు. గ్రామాల్లో శుభ్రతను కాపాడుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి మదన్ మోహన్, జిల్లా హౌసింగ్ అధికారి ప్రసాద్, ఎమ్మార్వో కిరణ్ కుమార్, ఎంపిడివో స్వరూప, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన, అక్షరాభ్యాసం

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ మున్సిపల్ పరిధి శాత్రాజుపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం అంగన్‌వాడీ లెవల్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ ఏనుగు జ్యోతి తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కేంద్రంలోని చిన్నారులకు కౌన్సిలర్ సొంత ఖర్చులతో యూనిఫాంలను పంపిణీ చేశారు. నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ ఏనుగు జ్యోతి తిరుపతి రెడ్డిని అంగన్‌వాడీ టీచర్లు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, తల్లులు, స్థానికులు పాల్గొన్నారు.

## భక్తుల సౌకర్యార్థం షెడ్డు నిర్మాణం చేపట్టాలి

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు ధరూర్ గ్రామస్తుల విన్నపం

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద భక్తుల సౌకర్యార్థం మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ శనివారం ధరూర్ గ్రామస్తులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ధరూర్ ఆంజనేయ స్వామి దేవస్థానానికి నిత్యం భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుంటారని, ముఖ్యంగా అంజన్న దీక్షా సమయాల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని తెలిపారు. వేసవి కాలం ప్రారంభం కావడంతో ఎండ తీవ్రత దృష్ట్యా భక్తులు, స్వాములు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. సరైన వసతులు లేక భక్తులు ఇబ్బంది పడుతున్నారని, దేవస్థానం ఆవరణలో ఒక షెడ్డు నిర్మాణానికి 5 లక్షల నిధులు మంజూరు చేయాలని వారు ఎమ్మెల్యేను కోరారు. గ్రామస్తుల విన్నపంపై ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సానుకూలంగా స్పందించారు. భక్తుల సౌకర్యార్థం దేవస్థానం వద్ద షెడ్డు నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ ఏఎంసీ చైర్మన్ కొలుగురి దామోదర్ రావుతో పాటు ధరూర్ గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి పాలన రెండవ రోజు పాఠశాల భవనాల పరిశీలన

గ్రామ సర్పంచ్ సుశీన్ సృజన

బీర్ పూర్ ప్రభాత వార్త.జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం నర్సింహులపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ సుశీన్,సృజన ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం ఘనంగా కార్యక్రమం లో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల వద్ద పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పిస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించినట్టు తెలిపారు.పాఠశాలలో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం, పాఠశాలలో శిథిలవస్థలో ఉన్న భవనాన్ని పరిశీలించారు. మండల ఎంపీడీవో భీమేష్ ఎంపీ ఓ మధుసూదన్ లు ఈ కార్యక్రమంలో భాగస్వాములు గా పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ,ఉప సర్పంచ్, మరియు వార్డు మెంబర్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అంగన్వాడి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాడుపడిన బావిలో బాలుని మృతదేహం లభ్యం

ఐదు రోజుల నుంచి ఎస్సై, సీఐ, గ్రామ యువత గాలింపు



**సారంగాపూర్, ప్రభాత వార్త** :మండలంలోని రేచపల్లి గ్రామానికి చెందిన చిన్నోజి రమేష్, జ్యోష్న దంపతుల కుమారుడు చిన్నోజి పవన్ తేజ మిస్సింగ్ అయినా ఘటన శనివారం ఎట్టకేలకు చెరువు దగ్గర గల పాడు బడిన బావి లో బాలుని మృతదేహం లభ్యమైంది పవన్ తేజ (10) హోళీ రోజు ఇంటి నుండి బయటకు వెళ్లి ఐదు రోజులైన బాలుని ఆచూకి లభించక మిస్టరీగా మారడంతో శనివారం జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్, సారంగాపూర్, బీర్పూర్ ఎస్ఐలు గీత, రాజు, స్పెషల్ పార్టీ పోలీసులు, గ్రామ యువత, కుటుంబ సభ్యులు, బంధువులు పలువురు బాలుని కోసం ఆటవి ప్రాంతంలో గాలింపు చేపట్టిన బాలునికి సంబందించి ఎలాంటి సమాచారం లభించలేదు. సాయంత్రం సమయంలో గ్రామ శివారులోని చెరువు దగ్గర ఉన్న పాత పాడుబడిన బావిలో బాలుని మృతదేహం పైకి తేలి కనిపించడంతో స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని బాలుని మృతదేహాన్ని, సైకిల్ను, చెప్పులు బయటకు తీసి పరిశీలించారు. బాలుని మృతదేహాన్ని పోస్టు మార్టంకు జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఐదు రోజులుగా కనిపించని బాలుడు బావిలో శవమై కనిపించడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సంఘటన స్థలానికి మృతుని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు భారీగా చేరుకుని బాలుని మృతదేహాన్ని పరిశీలించి కన్నీరుమున్నీరయ్యారు. బాలుని మృతిపై పోలీసులు విచారణ చేపడుతున్నారు

## పాస్పోర్ట్ పోయినది

నాపేరు గుమ్ముల శేఖర్ తండ్రి గుమ్ముల లింగన్న ఇంటి నెం. 270 గ్రామం. రేకులపల్లి మండలం. బీర్పూర్, జిల్లా. జగిత్యాల, నా పాస్‌పోర్ట్ నంబర్ ఆర్ 1604420 ను 1872017 గలది నేను తేదీ 20/02/2026న రేకులపల్లి నుండి బీర్పూర్‌కు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా అమార్గ మధ్యంలో పాస్‌పోర్ట్ పోయింది. ఎవరికైనా దొరికితే సంప్రదించండి.సెల్: 80080 94306.

## నేరాలు-దారుణాలు

# కన్న కొడుకే కడతెర్చాడు

-హత్య కేసును చెందించిన పోలీసులు - నిందితుడి అరెస్ట్



**రామడుగు, ప్రభాతవార్త** :రామడుగు మండల కేంద్రం లో నాల్గు రోజుల క్రితం జరిగిన మహిళ ఈరెల్ల గౌరమ్మ హత్య కేసును పోలీసులు చెదించారు. పోలీసుల కథనం ప్రకారం మృతురాలి చిన్న కొడుకు.. జల్సాలకు అలవాటై డబ్బులు బంగారం మాయం చేసిఅన్న పెళ్లి ఆపాలని దుర్మార్గపు ఆలోచన తో ఈ నెల మూడున ఇంట్లో మధ్యాహ్నం సమయంలో నిద్రిస్తున్న గౌరమ్మ పట్టపగలే హత్యకు గురైంది. మృతురాలికి ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు మహేష్ కుమార్ ఉపాధి నిమిత్తం సింగపూర్ కు తరచూ వెళ్లి వస్తుండేవారు. చిన్న కుమారుడు అనిల్ గ్రామంలో వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నాడు. ఈ క్రమంలో మృతురాలి పెద్ద కుమారుడు మహేష్ తన నాన్న కి సింగపూర్ నుండి 5 లక్షలు, వరి ధాన్యం 4 లక్షలు, రైతుబంధు డబ్బులు బ్యాంకు ఖాతాలో వేశారు. మహేష్ కుమార్ పెళ్లి ఈనెల 8న జరగాల్సి ఉండగా పెళ్లి ఖర్చుల నిమిత్తం డబ్బు అవసరం ఉన్నాయని డ్రా చేద్దామని తండ్రి కొమరయ్య అనిల్ కుమార్ ని తీసుకొని రామడుగు లోని తెలంగాణ గ్రామీణ బ్యాంకుకి వెళ్లి ఖాతాలో చెక్ చేయగా కేవలం లక్ష రూపాయలు మాత్రమే ఉన్నాయని బ్యాంకు అధికారులు తెలిపారు పెద్ద కుమారుడు మహేష్ కు సంబందించిన 12 గ్రాముల బంగారు బ్రాస్లెట్, రెండు బంగారం ఉంగరాలు అందులో ఒకటి ఏడు గ్రాములు మరొకటి ఆరు గ్రాములు ఇంట్లోకనిపించకుండా పోవడంతో వాటి గురించి అనిల్ కుమార్ ను అడగగా తెలంగాణ గ్రామీణ బ్యాంకులో కంటే ముద్ర బ్యాంకులో వడ్డీ ఎక్కువగా ఉందని డబ్బులు అందులో వేశానని అబద్ధం ఆడాడు. ఏటీఎం గురించి అని అబద్ధం చెప్పి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో సంతకం నాన్న తో చేపించి లక్షల రూపాయలతో పాటు బంగారం కూడా కరీంనగర్ లో గుర్తు తెలియని వ్యక్తులకి అమ్మి వేశాడు.తన జల్సాలకి అనిల్ కుమార్ ఇష్టానుసారంగా ఖర్చు చేశాడు. పెళ్లి ఖర్చుల కోసం ఎలాగైనా డబ్బులతో పాటు బంగారం తీసుకురావాలి అని ఇంట్లో వాళ్ళు అందరు అనిల్ ను ఒత్తిడి చేయడంతో అదే రోజు మధ్యాహ్నం తీసుకొస్తానని బయటకు వెళ్ళాడు.. ఖర్చు చేసిన డబ్బులు బంగారం తండ్రి అన్నకు ఎలా ఇవ్వాలిఅలోచిస్తూ వుండగా ఈ నెల 3న మధ్యాహ్నం ఇదే గ్రామానికి చెందిన గుమ్మల కిట్టయ్య కూతురు పెళ్లికి తండ్రి పెద్ద కుమారుడు మహేష్ వెళ్లారు. అనంతరం అమర కొండ సురేష్ ని తీసుకొని మహేష్ పెళ్లి కార్డ్స్ పంచేందుకు కరీంనగర్ వెళ్లారు. ఎలాగైనా అన్న పెళ్లిని ఆపాలనిఇదే అదునుగా భావించి ఇంట్లో నిద్రిస్తున్న తల్లి గౌరమ్మను చిన్న కుమారుడు అనిల్ కుమార్ఇంట్లో ఉన్న కత్తి తీసుకువచ్చి తల్లి గొంతును కనికరం లేకుండా గట్టిగా కోయడంతో అక్కడికక్కడే మృతి చెందింది. కాగా ఈనెల ఐదున మృతురాలి పెద్ద కుమారుడు మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు మృతురాలు చిన్న కుమారుడుఅనిల్ కుమార్ ను అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారణ చేపట్టడంతో హత్య చేసిన తీరును నిందితుడు అనిల్ ఒప్పుకున్నాడు. హత్యకు ఉపయోగించిన కత్తి వస్తువులను ఎస్సై రాజు స్వాదినపరుచుకుని కేసును చాకచక్యంగా నాలుగు రోజుల్లో చేదించారు. నిందితుడు అనిల్ కుమార్ ను అరెస్టు చేసి కటకటాలోకి పంపించారు. కేసును తొందరగా ఛేదించినందుకు ఏసిపి విజయ్ కుమార్ సిఐ ప్రదీప్ కుమార్ ఎస్సై రాజు పోలీస్ సిబ్బందిని అభినందించారు.


వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

### CHANGE OF NAME

★ నేను భిక్కనూరి అఖిల, W/o. బొమ్మెన ప్రసాద్ అను నేను నా పేరు బొమ్మెన అఖిల, W/o. బొమ్మెన ప్రసాద్‌గా మార్చు కొనుచున్నాను. చిరునామా: 3-24/1, చీకోడ్ గ్రామం, ముస్తాబాద్ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా, తెలంగాణ-505404.
(Ro.No.45971)

### గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# కోరుట్ల వార్త

## గడి పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు

### మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానం చేసిన హెచ్ యం సునావత్ రాజు

కోరుట్ల, ప్రభాతవార్త :



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల పాత్ర అమూల్యం అని ప్రధానోపాధ్యాయులు సునావత్ రాజు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం మహిళా ఉపాధ్యాయులను సన్మానించి, కేక్ కట్ చేసి, తినుబండారాలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, కుటుంబం, సమాజం, విద్య, వైద్యం, విజ్ఞానం వంటి ప్రతి రంగంలో మహిళలు ప్రతిభ కనబరుస్తూ దేశ అభివృద్ధికి విశేషంగా దోహదపడుతున్నారని పేర్కొన్నారు. మహిళలు కేవలం కుటుంబ పరిరక్షకులు మాత్రమే కాకుండా సమాజానికి మార్గదర్శకులు అని, బాలికలు విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, తమ ప్రతిభతో సమాజంలో ఆదర్శంగా నిలవాలని సూచించారు. మహిళలకు సమాన హక్కులు, గౌరవం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఉపాధ్యాయులు అబ్దుల్ రవూఫ్, పూర్ణ చందర్, ధన లక్ష్మి , సుమలత , సరస్వతి, భవాని విద్యార్థులు పాల్గొన్నారు.

## కోరుట్ల ఏరియా ఆసుపత్రిలో స్వచ్ఛభారత్ అభియాన్

కోరుట్ల, ప్రభాతవార్త :




పట్టణంలోని కోరుట్ల ఏరియా ఆసుపత్రిలో స్వచ్ఛభారత్ అభియాన్ లో భాగంగా గౌతమ్ హై స్కూల్ ఎన్సీసీ విద్యార్థు లకు అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సునీత రాణి మాట్లాడుతూ పరిశుభ్రమైన పరిసరాలు మంచి ఆరోగ్యానికి మూలమని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ ఇల్లు పాఠశాల చుట్టుపక్కల ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం చెత్త డబ్బాలో వేయాలన్నారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పై అలాగే చేతులు తరచుగా కడుక్కోవడం పరిశుభ్రమైన నీళ్లు తాగడం ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వంటి అలవాట్లు పాటించడం ద్వారా అనేక వ్యాధులు నివారించవచ్చన్నారు. స్వచ్ఛభారత్ లక్ష్యాలను సాధించేందుకు తమ వంతు బాధ్యతగా పరిశుభ్రతను పాటిస్తామని స్వచ్ఛ తెలంగాణ స్వచ్ఛ భారత్ అనే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గౌతమ్ హై స్కూల్ విద్యార్థులు ఆసుపత్రి కి విచ్చేసి ఆసుపత్రిలో ఉన్న చెత్త చెదారాన్ని ఎన్సీసీ విద్యార్థులు శుభ్రపరచారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆర్ఎంఓ డా. వినోద్ ఇన్ఫెక్షన్ కంట్రోల్ ఆఫీసర్ డా. రమేష్ శానిటేషన్ సూపర్వైజర్ మర్రి సంతోష్, ఐ సి ఎన్ సురేందర్, జ్యోతిర్మయి గౌతమ్ స్కూల్ ప్రిన్సిపాల్ గోపి, కిజార్, క్రిస్టినా, విజయ నాయక్ స్కూల్ విద్యార్థులు ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి పరీక్షలకు ఏర్పాటు పూర్తి

కోరుట్ల, ప్రభాతవార్త :

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ గంగుల నరేశం తెలిపారు. కోరుట్ల మండలంలోని అర్బన్, రూరల్ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో చదివే విద్యార్థుల కోసం తెలంగాణ విద్యాశాఖ ఈ సంవత్సరం మార్చి/ ఏప్రిల్లో నిర్వహించే పదవ తరగతి పరీక్షల కోసం 8 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ పరీక్షలు మార్చి 14న ప్రారంభమై ఏప్రిల్ 13 వరకు ముగుస్తాయన్నారు. ఈ పరీక్షలకు మొత్తం 1684 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, 8 పరీక్ష కేంద్రాలకు గాను ఎనిమిది మంది చీఫ్ సూపరెంట్లు, 8 మంది డిపార్ట్మెంటల్ అధికారులను, ఇద్దరూ వెహికల్ ఇన్చార్జిలు, ఇద్దరు కస్టోడియన్స్ పోలీస్ స్టేషన్లో క్వశ్చన్ పేపర్లు భద్రపరుచుటకు నియమించడం జరిగిందన్నారు. 8 పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు ఫర్నిచర్, ఫ్యాన్స్, ట్యూబ్ లైట్లు, మూత్రశాలలు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ప్రభుత్వ విప్

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని స్థానిక పిఎస్ఆర్ గార్డెన్ లో మాజీ సర్పంచ్ బొంగోని రాజా గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హాజరై ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ముస్లిం సోదరులకు రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని మతాలకు సమానంగా గౌరవిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి,సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ఉమ్మడి మేడిపల్లి మండల ఏఎంసీ చైర్మన్ మాదం వినోద్, మేడిపల్లి మండల మైనారిటీ అధ్యక్షులు ఎండీ అఖిల్, మునీర్, జాఫర్ అన్వర్,భీమారం మెడిపెల్లి మండలాల సర్పంచులు, ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

ఓదెల, ప్రభాతవార్త:




ఓదెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు వి పద్మ అధ్యక్షతన10వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు వీడ్కోలు సమావేశానికి గ్రామ సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ పాల్గొన్నారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు చాలా కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల దశలో మీరు పొందిన అనుభవాలను ఉపాధ్యాయుల నుండి మీరు తీసుకున్న మంచి విషయాలను గురించి జీవితంలో మంచి మార్గంలో ఉండే విధంగా అందరూ జీవిత ఆశయాన్ని ఏర్పాటు చేసుకోవాలని మంచి మార్గంలో ఉండాలని అందరు బాగా చదివి మంచి మార్కులు సాధించాలని తెలిపినారు ఈ కార్యక్రమంలో పోత్కపల్లి హెచ్ఎం సాంబయ్య మాజీ ఎస్ఎంసి చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా శనివారం కోరుట్ల మండలంలోని సంగెం గ్రామంలో ఎంపిడిఓ రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలలో శ్రమదానం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. మహిళా సంఘ భవన నిర్మాణాన్ని పరిశీలించి ఆయా పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీటి స్వరూప వెంకట్రావ్, ఉప సర్పంచ్ మహేష్ గౌడ్, పాలక వర్గ సభ్యులు, కార్యదర్శి శేఖర్, ప్రజలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉరివేసుకొని వివాహిత మహిళ ఆత్మహత్య..

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన కొక్కెర గంగామణి (29) అనే మహిళకు 10 సంవత్సరాల క్రితం వివాహమైనది. వీరికి ఒక కొడుకు, ఇద్దరు బిడ్డలు ఉన్నారు.. కొడుకు వేదాన్ష్ కి ఆటిజం ( మంద బుద్ధి) ఉండడంతో గత ఐదు సంవత్సరాల నుంచి కొడుకు ఆరోగ్యం బాలేదని బాధపడుతూ, మానసిక ఆవేదన గురై జీవితం మీద విరక్తి చెంది శనివారం తెల్లవారుజాముని మూడు గంటల ప్రాంతంలో ఆమె నివసిస్తున్న ఇంట్లోనే ఒక రూమ్ లో సీలింగ్ ఫ్యాన్ కు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తండ్రి తక్కళ్లపెల్లి గ్రామానికి చెందిన కాసాడి నడిపి గంగారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు.

## గురుకుల పాఠశాలను సందర్శించిన వైద్య సిబ్బంది

కోరుట్ల, ప్రభాతవార్త :

ఆర్బిఎస్కే కోరుట్ల బృందం పట్టణంలో టీజీఎంఆర్ఎస్ సి బాలుర పాఠశాలను వైద్య సిబ్బంది సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం ఆరోగ్య అవగాహన సెషన్ నిర్వహించారు. ఈ సెషన్లో టెలిమానాస్ సేవలు, అత్యవసర సంసిద్ధత, మానసిక శ్రేయస్సును ప్రోత్సహించడానికి ఒత్తిడి నిర్వహణపై దృష్టి సారించారు. ఆర్ బి ఎస్ కే కోరుట్ల వైద్యాధికారి డాక్టర్ రాధారాణి, ఫార్మసిస్ట్ డి. భార్గవి, ఏఎన్ఎం ఎం. నిరోష విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, వారి మెరుగైన ఆరోగ్యం కోసం సూచించారు. పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ జె. రాములు, స్టాఫ్ నర్సు శ్రీ ఎండి ఖాజా అసీరుద్దీన్ ఇన్ఛార్జి శంకర్తో పాటు విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మహిళా అభివృద్ధి తోనే దేశాభివృద్ధి

-మహిళా సాధికారితకు విద్య ఎంతో కీలకం

- చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్..

-రామకృష్ణ కళాశాలలో ఘనంగా ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మహిళల అభివృద్ధితోనే ఇంటితోపాటు దేశ అభివృద్ధి జరుగుతుందని జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణంలోని స్థానిక రామకృష్ణ డిగ్రీ అండ్ పీ జీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల ..మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి సమిండ్ల వాణి శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు ప్రతి రంగంలో తమ ప్రతిభను చాటుతూ ముందుకు



సాగుతున్నారని తెలిపారు. మహిళా సాధికారితకు విద్య ఎంతో కీలకమని పేర్కొన్నారు. విద్యార్థినులు సోషల్ మీడియాకు దూరంగా ఉండి తమ లక్ష్యాల సాధన కోసం కృషి చేస్తే ఉన్నత స్థాయికి చేరుకుంటారని సూచించారు. ప్రతి ఒక్కరికి నిజమైన శ్రేయోభిలాషి అమ్మేనని, అమ్మతో అన్ని విషయాలు పంచుకుంటే జీవితంలో తప్పులు జరిగే అవకాశాలు తగ్గుతాయని తెలిపారు.అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా కళాశాలలో నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాసం, క్విజ్, రంగోలి మరియు వీడియో మేకింగ్ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు చైర్ పర్సన్ వాణి శ్రీనివాస్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి సమిండ్ల వాణి శ్రీనివాస్ ని మరియు మహిళా అధ్యాపకులను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ, డైరెక్టర్ పల్లెల నరేష్, ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్, అధ్యాపకులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

# మహిళల సేవలు అభినందనీయం

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఏసీపీ ఎం. రమేష్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైమ్), ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గోదావరిఖని ఏసీపీ కార్యాలయంలో మహిళా పోలీస్ అధికారులకు ఘన సన్మానం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏసీపీ ఎం. రమేష్ ముఖ్య అతిథిగా హాజరై, మహిళా సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తున్న మహిళా పోలీస్ అధికారులను, సిబ్బందిని శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఏసీపీ ఎం. రమేష్ మాట్లాడుతూ, నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని కొనియాడారు. మహిళల్లోని సంకల్ప శక్తి, నిబద్ధత అభినందనీయమని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో మహిళల ప్రాముఖ్యతను వివరిస్తూ, "రిసెప్షన్, కోర్టు డ్యూటీ, పెట్రోలింగ్, బ్లూ కోట్స్, సైబర్ వారియర్స్ వంటి కీలక విభాగాల్లోనూ, అలాగే షీ టీమ్స్ ద్వారా పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కల్పించడంలో మహిళా పోలీసులు



అత్యంత సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారు" అని ప్రశంసించారు. ముఖ్యంగా గృహహింస, వైవాహిక వివాదాల కేసుల్లో బాధిత మహిళలకు భరోసా కల్పించడంలో వారు కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. మహిళా సిబ్బంది సంక్షేమం కోసం తాము ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఏసీపీ హామీ ఇచ్చారు. ధైర్యంగా ఉంటూ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని మహిళా అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు, రామగుండం ఎస్సై సంధ్యారాణి, రామగిరి ఎస్సై దివ్య, వన్ టౌన్ ఎస్సై అనూష మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల్ జిల్లా ప్రతినిధి మార్చి 7, ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డు లో నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులను ఆకస్మికంగా సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం ఆసుపత్రి నిర్మాణ పనులను చేపట్టిందని, ఈ క్రమంలో పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. 129.25 కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం సాయికుంట ప్రాంతంలో నిర్మిస్తున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంబ్రిడ్జ్ ప్లే స్కూల్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

రాయికల్ ప్రభాతవార్త:



రాయికల్ పట్టణంలోని కేంబ్రిడ్జ్ ప్లే స్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ కట్కమ్ రవీందర్, వైస్ చైర్పర్సన్ తురగ సౌజన్య శ్రీధర్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండి సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. మహిళల సాధికారతకు విద్య ఎంతో ముఖ్యమని, చిన్నప్పటి నుంచే బాలికలకు మంచి విద్య అందించాల్సిన అవసరం ఉందని సూచించారు.పాఠశాల విద్యార్థులు మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, నృత్యాలతో అందరినీ ఆకట్టుకున్నారు. మహిళల గొప్పతనాన్ని తెలియజేస్తూ చిన్నారులు చేసిన ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.

# పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా ఆసుపత్రిలో వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మెడికల్ సూపరిం టెండెంట్ డాక్టర్ శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొని, ఆసుపత్రిలో వివిధ విభాగాల్లో నిరంతరం



సేవలందిస్తున్న మహిళా సిబ్బందిని ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజ నిర్మాణంలో మరియు ఆరోగ్య సేవలలో మహిళల పాత్ర వెలకట్టలేనిదని, వారి నిబద్ధత అభినందనీయమని కొనియాడారు. అనంతరం మహిళా సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో ఆర్.ఎం.ఓ డాక్టర్ విజయ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ జమునతో పాటు ఆసుపత్రికి చెందిన పలువురు మహిళా డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది, ఫార్మసీ, ల్యాబ్, సపోర్టింగ్ మరియు శానిటేషన్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు.

# మెడికల్ స్టోర్‌లో అగ్ని ప్రమాదం

హుజురాబాద్/జమ్మికుంట, ప్రభాతవార్త :

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయం పక్క వీధిలో గల శ్రీదేవి ఫార్మసీ మెడికల్ స్టోర్ లో శనివారం ఉదయం 10 గంటల ప్రాంతంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మెడికల్ స్టోర్ లోని ఫ్రిడ్జ్ లో మంటలు చెలరేగి మెడికల్ స్టోర్ పూర్తిగా దగ్ధమైంది ప్రమాదం జరిగిన సమయంలో షాపు యజమాని జడల పందరి అందుబాటులో లేకపోవడం వల్ల ప్రక్కన నివసిస్తున్న వారు షాప్ యజమాని ఇంటి నుంచి మరో తాళపు చెవి తెప్పించి షాప్ తెరిచి ఎగిసిపడుతున్న మంటలను బకెట్ల ద్వారా నీళ్ల చల్లి మంటలను అదుపు చేయడం జరిగింది. మెడికల్ స్టోర్ లో మందులు చాలా వరకు దగ్ధం కాగా మిగతా మందులు పనికిరాకుండా పోయాయి షాపులోని ఫర్నిచర్స్ పనికిరాకుండా పోయింది అగ్ని ప్రమాదం వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేయాల్సి ఉంది.

# మంజూరైన వెడల్పుతోనే రోడ్డు నిర్మించాలి : శనిగరపు రమేష్

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం లోని పొత్కపల్లి గ్రామం నుంచి కాల్వ శ్రీరాంపూర్ వరకు నిర్మించాల్సిన డబుల్ రోడ్డుకు ప్రభుత్వం మొదటగా 66 ఫీట్ల వెడల్పు మంజూరు చేసినప్పటికీ, పొత్కపల్లి గ్రామ పరిధిలో అది 50 ఫీట్లకు తగ్గించడం సరైంది కాదని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు శనిగరపు రమేష్ అన్నారు. గ్రామాల అభివృద్ధి దృష్ట్యా భవిష్యత్తులో జనాభా పెరిగే అవకాశముందని, అలాంటి పరిస్థితుల్లో కొంతమందిని మెప్పించేందుకు రోడ్డును వెడల్పు తగ్గించడం సమంజసం కాదని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం మంజూరు చేసిన ప్రకారం కనీసం 60 ఫీట్ల వెడల్పుతో రోడ్డును నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు.ఒకవేళ రోడ్డు వెడల్పు చేయకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టేందుకు వెనుకాడమని హెచ్చరించారు.

# ముందస్తు మహిళ అంతర్జాతీయ దినోత్సవం

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:** మండలం లోని తారుపల్లి ఉన్నత పాఠశాలలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహిళలు ఇంటికే పరిమితం కాకుండా నంది రంగాలలో పనిచేస్తున్నారని పేర్కొన్నారు పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో భాగంగా స్థానిక సర్పంచ్ గాజనవేనా స్వరూప, శాలువాతో సత్కరించారు ఆమెతో పాటుగా పాఠశాలలో గ్రామ పంచాయతీలు పనిచేస్తున్న మహిళలందరినీ శాలువాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్య ప్రకాష్ రావు శ్రీనివాస్ ఆగయా ఎల్లయ్య రాజమౌళి రమేష్ వాసుదేవ రెడ్డి తదితరులు ఉన్నారు.



# ఎంఈఓ సరస్వతికి ఘన సన్మానం

జూలపల్లి,ప్రభాతవార్త:



అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 ని పురస్కరించుకొని జూలపల్లి మండలంలోని మహిళా ఉపాధ్యాయులు జూలపల్లి మండల విద్యాధికారిని కే.సరస్వతి ని శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు ఎన్.అరుణకుమారి, వి.అంజలి, ఎ.మాలతి,బి.రాణి సుప్రియా,శోభారాణి,ఎస్. తిరుమల, కె.ప్రియాంక పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వైఫల్యాల ప్రోగ్రామే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

**ప్రజలను మభ్య పెట్టేందుకే 99 రోజుల యాక్షన్ ప్లాన్..!**

**బిఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల. విద్యాసాగర్ రావు**



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలనప్రగతి ప్రణాళిక పేరుతో అమలు చేస్తున్న 99 రోజుల యాక్షన్ ప్రోగ్రామ్ పై బిఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తీవ్ర విమర్శలు చేశారు. ఈ కార్యక్రమము ప్రజలకు ప్రయోజనం కలిగించేదిగా కాకుండా కేవలం ప్రచార కార్యక్రమముగా మాత్రమే నిర్వహిస్తున్నారని శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాలు గడిచిపోయిన ప్రజలకు గణనీయమైన అభివృద్ధి కనిపించలేదని ,రెండున్నర ఏండ్ల పాలనలో చేసిన పనులు ఏమి లేకపోవడంతో ఇప్పుడు 99 రోజుల ప్రణాళిక పేరుతో మరో కార్యక్రమానికి తెరలేపారని విద్యాసాగర్ రావు విమర్శించారు. గతంలో నిర్వహించిన ప్రజా పాలన, గ్రామ సభ,ప్రజల నుంచి లక్షల సంఖ్యలో దరఖాస్తులు స్వీకరించినప్పటికి అవి ఇంకా పరిష్కారం కాకపోవడం,ప్రభుత్వ వైపాల్యానికి నిదర్శనం అని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించకుండా కొత్త కార్యక్రమాల పేరుతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం జరుగుతుందని ,రైతుల సమస్యల విషయంలో కూడా ప్రభుత్వం విపలమైందని, కోతల కాలం వచ్చినప్పటికీ రైతు భరోసా అమలు కాలేదని ,గత సీజన్కు సంబంధించిన పంట బోనస్ కూడా ఇవ్వలేదని విమర్శించారు. అంతే కాకుండా యూరియా సరఫరా విషయంలో కూడా ప్రభుత్వం విఫల మైందని, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. యువతకు ఉద్యోగాల విషయంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నిలబెట్టుకోలదని సాగర్ రావు అన్నారు. మొదటి ఏడాది లోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించి ,అధికారంలోకి వచ్చిన తర్వాత యువతను నిరాష పరిచారని అన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకటించామని చెప్పి చివరకు జాబ్ లెస్సు క్యాలెండర్ గా మారిందని విమర్శించారు. ఆరోగ్యం, విద్యా,గ్రామీణాభివృద్ధి వంటి రంగాలలో కూడా పరిస్థితి మెరుగుపడలేదని ఆయన వాఖ్యానించారు.



# మెట్‌పల్లి వార్త

## అంగన్వాడి కేంద్రంలో అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహణ

**మెట్పల్లి అర్బన్ ప్రభాతవార్త :**



మెట్పల్లి పట్టణంలోని శనివారం14వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో సామాజిక వేడుకలలో భాగంగా అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆల్మస్సీ మీటింగ్ నిర్వహించుకోవడం జరిగింది. దీనిలో భాగంగా గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యశ్రీ లక్ష్మీ పథకంలో ఉపయోగించుకోవాలని తెలియజేయడం జరిగింది. తెలంగాణలో ప్రజా పాలన ప్రభుత్వం అన్ని విధాల పిల్లలకు, గర్భిణీలకు బాలింతలకు పౌష్టిక ఆహారాన్ని అందించే విధంగా ప్రభుత్వం ధ్వారా అంగన్వాడిలో అందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో 14 వ వార్డు కౌన్సిలర్ ధోనికెల శిరీష, అంగన్వాడి సూపర్వైజర్ ప్రతిభ, అంగన్వాడి టీచర్ కారం రజిని, పిల్లలు,బాలింతలు,తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**మహిళా దినోత్సవ వేడుకల్లో చైర్మన్ లింబాద్రి**



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పేర్కొన్నారు. పట్టణంలోని రేగుంటలో ముందస్తుగా మహిళా దినోత్సవ వేడుకలు మెప్మా ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన చైర్మన్ లింబాద్రి మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్న అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ ఎండోమెంట్ చైర్మన్ సంతోష్ రెడ్డి కౌన్సిలర్ అజయ్ ఆర్య సంఘం పట్టణ అధ్యక్షులు మైలారపు రాంబాబు వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో...మహిళా దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ముందస్తుగా మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ సిబ్బందికి, పారిశుద్ధ కార్మికులకు చైర్మన్ లింబాద్రి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. కమిషనర్ స్పందన, మేనేజర్ వెంకటలక్ష్మి, డిఈ నాగేశ్వర్ రావు, సానిటరీ ఇంచార్జ్ ముజీబ్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే దామన్న సేవలు చిరస్మరణీయం

**నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రఘు**



**మెట్ పల్లి టౌన్ , ప్రభాతవార్త:** మెట్ పల్లి మాజీ ఎమ్మెల్యే తుమ్మల వెంకట రమణ రెడ్డి (దాము) ప్రజాక్షేత్రంలో అందించిన సేవలు చిర స్మరణీయమని నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రఘు పేర్కొన్నారు. శనివారం మాజీ ఎమ్మెల్యే తుమ్మల వెంకట రమణ రెడ్డి జయంతి సందర్భంగా పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న ఆయన విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రఘు మాట్లాడుతూ మెట్ పల్లి ఎమ్మెల్యేగా దాము ఎనలేని సేవలను అందించారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేద్దామని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేండ్ల రాజన్న, గడ్డం శివారెడ్డి, గడ్డం రాజారెడ్డి, కొండ్లేపు శ్రీనివాస్, వేముల రవి, తోకల సత్యనారాయణ, అశోక్, న్యాయవాది మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వ్యర్థ పదార్థాల కాల్చి వేత.

**మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా శని వారం రోజున కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య అధ్వర్యంలో సిబ్బంది వ్యర్థ పదార్థాలను కాల్చి వేశారు.గత కొన్ని సంవత్సరాల నుంచి కళాశాలలో వృథా పదార్థాలైన పుస్తకాలు,గైడ్ లు, జవాబు పత్రాలతో పాటు కాకతీయ యూనివర్సిటీకీ సంబంధించిన ఇతర పేపర్ లు వంటి వ్యర్థ పదార్థాలను కళాశాల సిబ్బంది కాల్చి వేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఉన్నత విద్య కళాశాల కమిషనర్ శ్రీమతి అల్లం రాజు దేవసేన సూచనల మేరకు ఎన్నో సంవత్సరాల నుంచి పేరుకుపోయిన దాదాపు 5 క్వింటాళ్ళ వృథా పదార్థాలను ఆ కళాశాల సిబ్బంది దహనం చేశారు. క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా కళాశాలలో చెత్త, చెదారమంతా ఖాళీ అయ్యిందని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే వేంకయ్య, వైస్ ప్రిన్సిపాల్ దేవన్నలతో పాటు కళాశాల బోధనా, బోధనేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## దీర్ఘకాల నీటి సమస్యకు చెక్

**దేవరకొండ, మార్చి 07, ప్రభాత వార్త :** దేవరకొండ మండలం కట్ట కొమ్ము తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న వడ్డెర కాలనీలో దీర్ఘకాలంగా ఉన్న నీటి సమస్యను సర్పంచ్ నేనావత్ జ్యోతి పాండు నాయక్ ఆధ్వర్యంలో శనివారం బోర్ మోటర్ బిగించి పరిష్కారం చూపారు. గ్రామంలో ప్రజల సంక్షేమం కోసం పార్టీలకు అతీతంగా కలిసి పనిచేయాలని, గ్రామ అభివృద్ధిలో అందరూ పాలుపంచుకోవాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని వడ్డెర కాలనీతో పాటు, పక్కనే ఉన్న పల్లె ప్రకృతి వనంలో ఉన్న మొక్కలకు నీటి కొరతను తీర్చేందుకు చెడిపోయిన బోరుకు కొత్త కరెంటు మోటార్ ను బిగించినట్లు తెలిపారు.వేసవిలో నీటిని చాలా జాగ్రత్తగా వాడుకోవాలని,అనవసరంగా వృధా చెయ్యవద్దని కోరారు.

## సీతారామాంజనేయ ఆలయ అధ్యక్షుడిగా రవి

**మెట్ పల్లి,ప్రభాతవార్త:**




మండలంలోని ఆత్మకూర్ సీతారామ్నాజనేయ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడిగా మెడిచేలిమేల రవి ని శనివారం ఏకగ్రీవంగా ఎ న్నుకున్నారు. ఈసందర్భంగా సర్పంచ్ చిట్యాల రాజారామ్,వీడిసి అధ్యక్షులు పుర్రె రమేష్, గ్రామస్తుల సమక్షంలో ఆలయ కమిటీని ప్రకటించారు.ఈకార్యక్ర్నమలో ఆలయ తాజా మాజీ అధ్యక్షులు తిపిరెడ్డి జీవన్ రెడ్డి,స్వాములు దుద్దుల తిరుపతి,కాటిపెల్లి సురేష్ రెడ్డి, లక్కం మహిపాల్, పూండ్ర సత్యనారాయణ, కుంట సాయిరెడ్డి,భూమేష్, చౌటుపల్లి మల్లేష్, దేశావేని సత్యనారాయణ, పాలెపు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ములుగు ప్రజలకు క్షమాపణ చెప్పాలి

**మహిళా కౌన్సిలర్లు.**

**ములుగు ప్రభాత వార్త,** ములుగు మున్సిపాలిటీ ప్రజల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెంటనే బేషరతుగా ములుగు ప్రజలకు క్షమాపణ చెప్పాలని మున్సిపాలిటీ మహిళా కౌన్సిలర్లు డిమాండ్ చేశారు.మున్సిపాలిటీ అభివృద్ధి నిధులు ప్రజలకు చెందినవని, వాటి వినియోగంపై చర్చించే హక్కు ప్రజలు ఎన్నుకున్న కౌన్సిలర్లకే ఉంటుందని వారు తెలిపారు. మున్సిపాలిటీ టెండర్ల విషయంలో గ్రంథాలయ చైర్మన్ జోక్యం చేసుకోవడం సరైనది కాదని పేర్కొన్నారు.టెండర్ల ప్రక్రియకు ముందు మున్సిపల్ బాడీ ప్రతిపాదనలు అవసరమని, పూర్తి వివరాలు తెలియజేయకుండా టెండర్లు పిలవడంపై తాము కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. మహిళా కౌన్సిలర్లను కించపరిచేలా మాట్లాడితే సహించబోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ కోయిల లక్ష్మి, 7వ వార్డు కౌన్సిలర్ బైకాని సునీత, 15వ వార్డు కౌన్సిలర్ రెసోజు పద్మ వేణుగోపాలచారి, 17వ వార్డు గోనెల భరత్ కుమార్, 18వ వార్డు బైకాని అనూష సాగర్ పాల్గొన్నారు.

## పట్టుచీరపై దేశ మహిళా క్రీడాకారుల చిత్రాలు



**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :**
సిరిసిల్ల పట్టణంలోని చేనేత కళాకారుడు హరిప్రసాద్ పట్టుచీరపై క్రీడల్లో విజయాలు సాధించిన మహిళ చిత్రాలను చీరపై నేశారు. మూడు నెలల పాటు హరి ప్రసాద్ రేఖ దంపతులు చేనేత మగ్గంపై క్రీడాకారుల చిత్రాలను నేసి దేశ గొప్పతనాన్ని చిత్రీకరించారు. షూటర్ సుజిత్ సింగ్ ముఖచిత్రాలు , మహిళా క్రికెట్ వరల్డ్ కప్ , మహిళా కబడ్డీ , వరల్డ్ కప్ అంధుల మహిళా క్రికెట్ వరల్డ్ కప్ , ఆర్చర్ సీతల్ దేవి జ్యోతి చిత్రాలు ఒకే చీరపై ఇమిడే విధంగా నేశారు. మన దేశ మహిళల విజయాలను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మరోసారి గుర్తుచేయాలని ఈ ప్రత్యేకమైన చీరను సిద్ధం చేశానని తెలిపారు.


## కందికట్కూరులో ఉచిత వైద్య శిబిరం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలములోని కంది కట్కూరు గ్రామములో నేడు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ చింతపెల్లి విజయమ్మ తెలిపారు. కరీంనగర్ అపెక్స్ మరియు ఆధ్య పిల్లల హాస్పిటల్ ఆధ్వర్య లోఏర్పాటు చేసే శిబిరములో డాక్టర్లు వివిధ రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు అందిస్తారని సూచించారు.స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో వైద్య శిబిరం ఏర్పాటు చేశామని సర్పంచ్ పేర్కొన్నారు.

## ప్రయాణ ప్రాంగణం అనే బోర్డు లేక ఇబ్బందులు



**ముస్తాబాద్ ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో ముస్తాబాద్ నూతన బస్టాండ్ కు ప్రయాణ ప్రాంగణం,బస్ షెల్టర్ ముస్తాబాద్ అనే బోర్డు (సూచిక)లేక చాలా మంది ప్రయాణీకులు ఇబ్బందులకు గురవుతున్నారు.నూతన బస్టాండ్ నిర్మాణం జరిగినప్పటి నుండి బస్టాండ్ కు బోర్డు లేదు,దాని వల్ల హైదరాబాద్,కామారెడ్డి,కరీంనగర్,సిద్దిపేట నుండి ముస్తా బాద్ కు వచ్చే బందువులు చాలా సందర్భాల్లో బస్ లో వుండి బస్టాండ్ కు బోర్డు, (పేరు) లేక వేరో చోట దిగి తిరిగి ముస్తాబాద్ కు వచ్చిన సందర్భాలు చాలా ఉన్నాయని చెప్పవచ్చు.ఇక పాత బస్టాండ్ విషయానికి వస్తె పేరుకే పాత బస్టాండ్ అక్కడ బస్ స్టాండ్ వుండదు కానీ స్టాఫ్ వుంటుంది.కొన్ని సందర్భాల్లో ప్రయాణీకులు బస్టాండ్ ఇక ముందు వస్తాదనుకొని తెర్లుమద్ది మూలన దిగిన సందర్భాలు కూడా ఉన్నాయి.ఇది ముస్తాబాద్ యొక్క బస్టాండ్ పరిస్థితి జిల్లాలోనే పేరుగాంచిన మండలం చిన్న బోర్డు లేక ఎంత ఇబ్బంది అని స్థానికులు ముచ్చటిస్తున్నారు.డిపో మేనేజర్ కు ఫోన్ చేసి బోర్డు పెట్టించమని అడిగితే పెట్టిస్త అని చెప్పడమే తప్ప పెట్టిందే లేదు అని ప్రయాణీకులు వాపోతున్నారు.ఇకనైనా డిపో మేనేజర్ స్పందించి బస్ షెల్టర్ ముస్తాబాద్ అనే బోర్డు వేస్తే ప్రయాణికులకు ఇబ్బందులు తప్పినట్టే అని స్థానికులు అంటున్నారు.

## గంజాయి పట్టివేత ఇద్దరు అరెస్ట్ రిమాండ్ కు తరలింపు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**
మండలంలోని ఆయా ప్రాంతాల్లోగంజాయి సేవిస్తూ,అమ్ముటకు ప్రయత్నిస్తున్న ఇద్దరు వ్యక్తులను శనివారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు రూరల్ సి ఐ కదిరే నాగేశ్వరరావు తెలిపారు.మండలంలోని రామోజీపేట గ్రామానికి చెందిన చింతమడక అజయ్, పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన కోడిముంజ సాయి గత కొంతకాలంగా గంజాయి సేవిస్తూ అలాగే చుట్టుపక్కల గ్రామాలలోయువతకు చేరవేస్తూ డబ్బులు సంపాదించుకుంటున్నట్లు పేర్కొన్నారు.శనివారం రోజున గంజాయిని అమ్ముటకు ప్రయత్నించగా అనంతారం శివారులో పట్టుకొని వారి వద్ద నుండి 65 గ్రాముల గంజాయిని పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేశామన్నారు.విచారణ చేపట్టిన సిరిసిల్ల రూరల్ సిఐ కదిరె నాగేశ్వరరావు నిందితులను జ్యుడీషియల్ కస్టడీ నిమిత్తం రిమాండ్ కు తరలించామన్నారు.

## ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలములోని వివిధ పాఠశాలలతో పాటు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో శనివారం ముందస్తు అం మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు.వాణి శ్రీ,వాణినికేతన్ పాఠశాలల్లో మరియు కేశన్నపల్లె గ్రామములో సర్పంచ్ పోతరాజు చంటి ఆధ్వర్యంలో వేడుకలు ఏర్పాటు చేశారు.మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా ఎదగాలని పలువురు ఆకాంక్షి ంచారు.ఈ సందర్భంగా పలువురు మహిళలను శాలువాతో సత్కరించారు.

## ప్రమాదం జరుగకుండా చీరలే రక్షణా!

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**
రహదారి పక్కన ఉన్న బావుల్లో పడకుండా చీరలే కాపాడుతాయా అని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు.గత కొంత కాలంగా మండలములోని ఆయా గ్రామాలను కలిపే రహదారుల పక్కన వ్యవసాయ బావులు అనేకంగా ఉన్నాయి.కొన్ని బావులకు రోడ్డు పక్కన రక్షణ గోడను వాహనదారులకు రక్షణార్థం నిర్మించారు.మరి కొన్ని గ్రామాల్లో గాలికొదిలేశారని ప్రజల నుండి విమర్శలు వస్తున్నాయి.గతములో ఆయా పత్రికల్లో కథనాలు రావడముతో ప్రత్యేక అధికారుల పాలనలో తూ తూ మంత్రంగా ప్రమాదాలు జరుగకుండా ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేశారు అప్పటి గ్రామ అధికారులు.ఇల్లంతకుంట నుండి రహీంఖాన్ పేట వెళ్లే దారి పక్కన ఉన్న బావికి రక్షణ గోడగా చీరలు,కర్రలు ఉపయోగించి ప్రమాదం జరుగకుండా ఏర్పాటు చేశారు.కానీ చీరలు ప్రమాదం జరుగకుండా కాపాడుతాయా అని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా గ్రామ అధికారి శాశ్వత పరిష్కారం చూపి ప్రమాదాలు జరుగకుండా ఏర్పాటు చేయాలని అటుగా వెళ్లే వాహనదారులు కోరుతున్నారు.

## అపరల్ పార్క్ ను సందర్శించిన



## హైకోర్టు న్యాయమూర్తులు

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**
సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపరల్ పార్క్ ను హైకోర్టు న్యాయమూర్తులు శనివారం సంద ర్శించారు. హైకోర్టు న్యాయ ఎమూర్తులు జస్టిస్ తుకారామ్ ,జస్టిస్ పుల్ల కార్తిక్ ,జస్టిస్ ఈ.వి. వేణు గోపాల్,జస్టిస్ జె.శ్రీనివాసరావు , జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీరజ అపరల్ పార్క్ లో ని కంపెనీల ఉత్పత్తులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు , పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:**
మున్సిపల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం సినారె కళామందిర్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ కౌన్సిలర్లు, మున్సిపల్ మహిళా అధికారులు, సిబ్బంది లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖాదీర్ పాష , వైస్ చైర్మన్ దార్ల సందీప్, కౌన్సిలర్ సభ్యులు అధికారలు మరియు సిబ్బంది






## ఆరు మహిళా సమైక్య భవనాలు మంజూరు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**
గంభీరావుపేట మండలానికి ఆరు మహిళా సమైక్య భవనాలు మంజూరైనట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్ శనివారం తెలిపారు. మండల అభివృద్ధిలో భాగంగా ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా మండల కేంద్రానికి మూడు, శ్రీ గాధ, రాజుపేట, జగదాంబ తండాకు ఒక్కొక్కటి చొప్పున మహిళా సమైక్య భవనాలు మంజూరైనట్లు వివరించారు. మంజూరుకు సహకరించిన సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ కు మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మహిళా సాధికారికత లక్ష ్యంతో వెళ్తున్నట్లు తెలిపారు. కోటి మంది మహిళలకు కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ముందుకు వెళుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మహిళలంతా అండగా నిలబడి ఆశీర్వదించాలని కోరారు.

## కేజీబీవీ విద్యార్థులకు వైద్య పరీక్షలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గంభీరావుపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల రెసిడెన్షియల్ విద్యాలయంలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. హాస్టల్లోని 261 మంది విద్యార్థినిలకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఆర్, వ్యక్తిగత పరిశుభ్రత పై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లు గారి పద్మ, ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, వైద్యాధికారులు అభినయ్, పుష్ప, అఖిల్, అరుణ ప్రిన్సిపాల్ వసంత లతోపాటు కళాశాల సిబ్బంది మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ పంపిణీ

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సిరిసిల్ల నియోజకవర్గ శాసనసబ ్యులు కేటీఆర్ సహకారంతో ( గిఫ్ట్ ఏ స్మైల్ ) కింద శనివారము పరీక్షా ప్యాడ్స్ పంపిణీ చేశారు. స్థానిక సర్పంచ్ దుంపల చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ ను అందజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదివి పది పరీక్షలలో అత్యధిక మార్కులతో నూరు శాతం ఫలితాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బోయన్న గారి నారాయణ, ఉపసర్పంచ్ హమీద్, మాజి ఏఎంసీ చైర్మన్ హనుమంత రెడ్డి, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొలనూరు వేణు, వార్డు సభ్యులు గొల్లపల్లి స్వామి లతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు అమలు చేయాలని బిజెపి నిరసన

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**
ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ బిజెపి నాయకులు శనివారము గంభీరావుపేట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. మండల బిజెపి అధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో నాయకులు కార్యాలయం ఎదుట బైఠాయించి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని నినాదాలు చేశారు. అనంతరం తహసిల్దార్ మారుతి రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వాజిద్ హుస్సేన్, మండల ప్రధాన కార్యదర్శి మలేష్ యాదవ్, పొన్నాలపల్లి గ్రామ సర్పంచ్ పొన్నాల మహేష్, ఉపాధ్యక్షులు నర్సింలు, మోహన్ కార్యదర్శి స్వామి, కృష్ణ కాంత్ యాదవ్, డాక్టర్ సత్యనారాయణ, బండ దేవయ్య, లింగం, అంజన్ రావు, శ్రీనివాస్, తిరుపతి పిట్ల రాజేష్ లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పని కట్టుకుని బద్నాం చేయవద్దు

## మాట్లాడితే ట్యాక్స్ లేదు కాబట్టి ఏది మాట్లాడినా ప్రజలు ఒప్పుకోరు

## తప్పుడు సమాచారం తో నాపై ఎంపీ వ్యక్తి గతంగా విమర్శలు

### జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**
ముఖ్యమంత్రి కి చదువు లేదు అనడం ఎంతవరకు సమంజసం అని నిజాంబాద్ ఎంపీ జఢ్చర్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై మండిపడ్డాడు..జగిత్యాల మోతే రోడ్డు పార్టీ కార్యాలయం లో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఎంపీ అరవింద్ కేంద్రీయ విద్యాలయం విషయం లో ఎమ్మెల్యే సంజయ్ కాలయాపన చేస్తున్నారు అని విమర్శించారు.నన్ను పనిగట్టుకొని బద్నాం చేయాలనీ,ఈర్ష్యా తో కూడిన మాటలు మాట్లాడటం,నిందలు వేయడమే పనిగా పెట్టుకున్నారు అన్నారు.జగిత్యాల ప్రజలు నన్ను గెలిపించారు ఆది వారికి వారి అనుచరులకు నచ్చక కావాలని నాపై పచ్చి అబద్ధాలు మాట్లాడడాన్నీ పూర్తిగా ఖండిస్తున్నా అన్నారుజగిత్యాల అభివృద్ధి పనులతో నేను సమాధానం చెప్తా ఎప్పుడూ ప్రెస్ మీట్ లు పెట్టీ విమర్శించడం నా నైజం కాదు అన్నారు ట్యాక్స్ లేని మాటలు ఎవరు ఏదైనా మాట్లాడవచ్చు కొంచెం విజ్ఞతతోని మాట్లాడాలి పేర్కొన్నారుజగిత్యాల పట్టణం అభివృద్ధి నా ప్రధాన ఎజెండా తెలుసుకోవాలన్నారునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కిగత ఏడాది నవంబర్ 2025 లో కేంద్రీయ విద్యాలయం స్థలం కోసం లేఖ రాయడం జరిగింది.మంత్రి ఎండార్స్ చేసిన పత్రాలు సైతం వాట్సాప్ కూడా చేస్తా,ఎలాంటి ఫోర్జరీ లేదు అవసరమైతే ఫోరెన్సిక్ ల్యాబ్ కు కు పంపవచ్చు అన్నారు.ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ కేంద్రీయ విద్యాలయం మినీ స్టేడియం కు స్థలం ఇవ్వాలని జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ,ముఖ్యమంత్రి కి సైతం వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.కొన్ని సార్లు పనుల్లో జాప్యం జరుగుతుంది అంత మాత్రాన వ్యక్తి కేంద్రం గా విమర్శ చేయడం తగదు అన్నారు ఎంపీ మాటలు వారి విజ్ఞత కి వదిలేస్తున్న అన్నారు కేంద్రీయ విద్యాలయం విషయం లో నేను చేసిన ప్రతి పని పూర్తి ఆధారాలతో ఉన్నాయి.సోషల్ మీడియా యుగం లో ఎది దాచాలన్నా ఏదీ దాగదు అన్నారు.చల్గల్ వాళంతరి లో దాదాపు ఇంకా 80 ఎకరాలు భూమి ఉంది అన్నారు ఇంటిగ్రేటెడ్ స్కూల్ కి టెండర్ ప్రక్రియ పూర్తి అయింది కాంట్రాక్టర్ కూడా రెడీ గా ఉన్నాడు. కేంద్రీయ విద్యాలయం టెండర్, కాంట్రాక్ట్ గురించి తనకు సమాచారం లేదు ఎవరో తెలియదు. సిద్ధంగా ఉన్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ కి స్థలం విషయం లో కొంత ఆలస్యం తో విద్య సంస్థల ఏర్పాటు కోసం విద్యార్థుల విద్య కోసం నిరంతరం పని చేస్తున్నా అన్నారు కేంద్రీయ విద్యాలయం నుండి కలెక్టర్ దృష్టికి స్థలం విషయం రాగాఆర్ డి గారు చల్గల్ వాలాంతరి స్థలం మ్యాప్ తో సహా సర్వే చేసి 5 ఎకరాలు పంపడం జరిగింది మంత్రులను ముఖ్యమంత్రి ని స్థలం విషయం లో పలుమార్లు కోరడం జరిగింది వారు సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశించారు. కొంత ఆలస్యం అవడం సహజం అన్నారుఆర్టికల్275 కింద గిరిజనులకు రావాల్సి న నిధులు కేంద్ర మంత్రిని గతం లో కోరగా ఇప్పటి వరకు నిధులు మంజూరు చేయలేదు అన్నారు జగదల్ పూర్ నిజామాబాద్ జాతీయ రహదారి అనంతారం బ్రిడ్జి మరియు రాయికల్ సింగరావు పెట్ బ్రిడ్జి విషయం లో ఉన్నది మరియు నిధులు మంజూరు చేయాలని ఎంపీ గారిని కోరగా నిధుల మంజూరుకు జాప్యం ఎందుకు చేస్తున్నారు.కలిసి పని చేస్తే అభివృద్ధి సాధ్యం అంతేకాని విమర్శ లు చేయటం సరికాదు అన్నారు జగిత్యాల నియోజకవర్గ అన్ని వర్గాల ప్రజలకు మీ వంతుగా కేంద్రం నుండి నిధులు మంజూరు కోసం ఎంపీ కృషి చేయాలి అన్నారు కేంద్రీయ విద్యాలయం విషయం లో రాజకీయాలు చేయడం బాధాకరం...అన్ని వర్గాల వారు కలిసి నన్ను గెలిపించారు...సేవా కోసమే ప్రజలలోకి వచ్చా...వ్యక్తి గత దూషణలు రాజకీయాలకు మంచిది కాదు...మాజీ మున్సి పల్ చైర్మన్ బొగ శ్రావణి బి అర్ ఎస్ చైర్మెన్ గా ఉండి 6 నెలలు ఎంపీతో చర్చలు జరిపి బీజేపీ లో చేరారు అని ఎంపీ గారే అన్నారు.ప్లాన్ ప్రకారం నాపై వ్యక్తిగత దూషణలు మాజీ చైర్మెన్ చేశారు అని నేడు తెలిసింది.వారి అనుచరుల కోసమే,తప్పుడు సమాచారం తో నాపై ఎంపీ విమర్శలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగినందయ్య,మున్సి పల్ చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, మాజీ మున్సి పల్ చైర్మన్ లు గిరి నాగభూషణం అడువల జ్యోతి లక్ష్మణ్,వైస్ చైర్మన్ పర్వీన్ మున్నా,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీరం రాజేష్, టీ పీ సి సి ఆన్ ఆర్ ఐ సెల్ చాంద్,నాయకులు గట్టు సతీష్,క్యాదసు నాగయ్య,బాలే శంకర్,తోట మల్లికార్జున్,అహమ్మద్,చందా పృథ్వీ,బద్దం జగన్ మోహన్ రెడ్డి,బోడ్ల రాజు,కొలగాని సత్యం,మ్యానపురిమహేష్, కయ్యూం, కుసరి అనిల్,కౌన్సిలర్ లు దుమాల రాజ్ కుమార్,సాయి కిరణ్,ఏనుగుల రాజు,శ్రీనివాస్,శ్రీరామ్ భిక్షపతి,రామకృష్ణ రెడ్డి,రాజు,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్వి డిగ్రీ కళాశాలలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:** పట్టణంలో స్థానిక ఎన్ ఎస్ వి డిగ్రీ కళాశాలలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి వేడుకలకు ముఖ్యఅతిథిగా రామకృష్ణ మరియు ఎన్ఎస్వి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ గారు మరియు నలంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ మరియు ఎన్ ఎస్ వి డిగ్రీ కళాశాల అకాడమిక్ డైరెక్టర్ శ్రీపాద నరేష్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో విద్యార్థులకు ప్రత్యేకంగా ఎస్సే రైటింగ్ , ఉపన్యాస , డ్రాయింగ్ కాంపిటీషన్,పవర్ పాయింట్ ప్రజెంటేషన్లలో కాంపిటీషన్స్ నిర్వహించి విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు బహుమతులు ప్రధానం చేయడంతో పాటు నేటి సమాజం అభివృద్ధిలో మహిళలది ప్రత్యేక పాత్ర ఉందని ప్రస్తుత టెక్నాలజీ యుగంలో విద్యార్థినిలు అందరూ సోషల్ మీడియా ప్రభావానికి లోను కాకుండా వారికి కావలసిన నాలెడ్జి కోసం మాత్రమే ఈ సోషల్ మీడియాను వాడాలని అలాగే ఈరోజు ఏ రంగంలో చూసిన అత్యధికంగా స్త్రీలు అభివృద్ధి పథంలో ముందుంటున్నారని రాబోయే రోజుల్లో ఇంకా వారు ఒకరిపై ఆధారపడకుండా ప్రతి ఒక్కరూ సెల్ఫ్ కాన్ఫిడెన్స్ తో మంచి ఉద్యోగాలకు సన్నద్ధమై ఉద్యోగాలు సాధించి నవ సమాజ నిర్మాణంలో ఇక్కడ చదువుతున్న ప్రతి విద్యార్థినిల పాత్ర ఉండాలని నేను బాగుండాలి నాతో పాటు నా కుటుంబం బాగుండాలి అలాగే సమాజాభివృద్ధిలో నా పాత్ర ఉండాలని అనుకున్నప్పుడే సమాజ అభివృద్ధి జరుగుతుందన్నారు.ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ మహిళ లెక్చరర్స్ ని మెమొంటోతో సన్మానించారు ఇట్టి కార్యక్రమంలో కళాశాల చైర్మన్ శ్రీహరి రామకృష్ణ గారు అకాడమిక్ డైరెక్టర్ నరేష్ గారు ప్రిన్సిపాల్ గోపి మునీందర్ రెడ్డి గారు మహిళా కళాశాల ప్రిన్సి పల్ కస్తూరి మల్లికార్జున్ గారు మరియు కళాశాల అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# సూర్య పబ్లిక్ స్కూల్లో ఘనంగా ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు

## విద్యార్థుల మహిళా పేరెంట్స్‌కు పాటల పోటీల నిర్వహణ

**బీర్‌పూర్ ప్రభాత వార్త.** జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని సూర్య పబ్లిక్ స్కూల్ పాఠశాలలో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ కిరణ్ పాఠశాలలో మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అంతేకాకుండా పాఠశాలలో విద్యార్థుల మహిళ పేరెంట్స్ కి కల్చరల్ ప్రోగ్రామ్స్ నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నా రని మహిళలు మద్దతు లేకుండా ఏ రంగంలోనూ విజయం సాధించలేదని ప్రతి విజయం వెనుక ఒక స్త్రీ శక్తి ఉంటుందని సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా పేరెంట్స్ మరియు విద్యార్థులు ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త



## మహిళ డిగ్రీ కళాశాలలో వైద్య శిబిరం



**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:** జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల హెల్త్ క్లబ్, ఎన్ ఎస్ ఎస్ శ్రావణి సామాజిక సాహితీ, సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాలలోని ప్రముఖ గైనకాలజిస్టులు రోజా, వినీల లు విద్యార్థులను పరీక్షించి మందులను అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ, కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రయ్య , సమాఖ్య అధ్యక్షులు డిండిగాల విట్టల్, కార్యవర్గ సభ్యులు, హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్ జి. నీరజ, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి. శ్రీలత, రామ చంద్రం, మల్లికార్జున్, జమున, సునీత, సంగీత, వీణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 50 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు.

## అక్రమంగా నిర్మించిన షెడ్డును కూల్చేసిన మున్సిపల్ అధికారులు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



జగిత్యాల పట్టణంలోని స్థానిక చింతకుంట స్మశాన వాటిక స్థలం మరియు చెరువు కబ్జాకు గురి చేస్తు న్నారు. ఇటీవల కౌన్సిలర్లు సిరి కొండ వరలక్ష్మి శ్రీనివాస్ , అరవ లక్ష్మిరాజు, పంబల సుజాత రాము, కొండ అరుణ ,సిరికొండ వరలక్ష్మి , నిమ్మల నాగరాజు గట్టపల్లి మానస జ్ఞానేశ్వర్ లు ఫిర్యాదు చేశారు. చెరువు పక్కన ఉన్న అక్రమంగా కట్టడాలను పరిశీలించారు. ఈ విషయాన్ని మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేయడంతో శనివారం అక్రమంగా నిర్మించిన షెడ్డును తొలగించిన జగిత్యాల మున్సిపల్ అధికారులు. ఇకపై అక్రమంగా నిర్మిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

## భూమారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామానికి చెందిన నాగులపల్లి భూమారెడ్డిఇటీవల గుండె సంబంధిత సమస్యతో జగిత్యాలలోని శ్రీ లక్ష్మి నర్సింగ్ హోమ్ కార్డియాలజీ విభాగంలో చేరగా,వైద్యులు విజయవంతంగా స్టెంట్ వేసి చికిత్స అందిస్తున్నారు.విషయం తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శనివారం ఆసుపత్రిని సందర్శించి భూమారెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు,మెరుగైన చికిత్స అందించాలని ఆసుపత్రి వైద్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు డాక్టర్ నితిన్,జాబితాపూర్ మాజీ సర్పంచ్ అంకం సతీష్,లవంగ రాజేందర్, గ్రామానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మినరల్ వాటర్ కేంద్రాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల నిత్య జన గణ మన మిత్ర బృందం ఆధ్వర్యంలో వుటూరి గంగారం సరోజనల జ్ఞాపకార్థంతో జగిత్యాల పట్టణ టవర్ సర్కిల్ సెంటర్‌లో వుటూరి వాసు సౌమ్య సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రం ఉచిత మినరల్ కూల్ వాటర్‌ను మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రారంభించారు.

# ఎర్ర.. ఎర్ర దారుల్లో.. ఎర్రాని దారుల్లో..
# నాడు ఎదిరించి పొరాడిరమ్మ.. నేడు జనంలోనే కలిసిపోయిరమ్మ..

## వనాన్ని వదిలి.. ఆయుదాలు విడిచి..
## 130మంది మావోయిస్టుల లొంగుబాటు..
## శాంతికి తెలంగాణలో పెద్దపీట.. సిఎం రేవంత్‌రెడ్డి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

అసలే ఎండకాలం.. ఆపై దండకారణ్యంలో ఆకులు రాల్చేకాలం.. ఇది మావోయిస్టులకు ప్రతియేట కరువుకాలం.. గత కొద్ది రోజులుగా దండకారణ్యంలో చెట్ల నుండి

ఆకులురాలిపోతున్న శబ్దాలే వినిపిస్తున్నాయి. తుపాకుల తూటాల శబ్దాలు కనుమరుగయ్యాయి. ఇప్పుడు అరణ్యంలో పక్షుల కిలకిల రాగాలు.. కౄరజంతువులు అరుపులు.. రాలిపోతున్న ఎండుటాకుల శబ్దాలు కొద్దోగొప్పొ వాగుల్లో.. వంకల్లో.. సెలయేరుల్లో... జాలువారిపోతున్న జలాల శబ్దాలు.. వాగుల వెంట పశుపక్షాతులు తప్ప.. నీటి కోసం వచ్చేవారు కానీ, ఆ నీటిలో స్నానాలు చేసేవారు కానీ, దండకారణ్యాలలో ఆ దృశ్యాలు

కనుమరుగైపోయాయి. ఆదివాసీ ప్రజలు.. అన్నల కోసం అంతోఇంతో ఆకలితో వస్తే.. ఏళ్లతరబడి అన్నంపెట్టిన ఆ పేదింటి చేతులు.. ఇప్పుడు ఎవరికైన పెడుదామన్న అడవులలో అన్నలు లేకుండాపోయారు. ఆకలి అంటూ వచ్చేవారు కరువయ్యారు. ఇంతకాలం కన్నతల్లిలా కడుపులో పెట్టుకున్న పచ్చటిచెట్లు, పొదల పొదల గట్లు తొమ్మిదిగుట్టలుగా ఉన్న కర్రగుట్టలు సిన్నబోతున్నాయి. అడవుల్లో అన్నల అడుగుల శబ్దాలు

కరువైపోయాయి. అనాడు ప్రజల కోసం.. ఎర్ర ఎర్ర దారుల్లో.. ఎర్రని దారుల్లో.. నాడు ఎదిరించి పొరాడిరమ్మ.. నేడు దేశ కాలగతులకు తలొగ్గి అడవిని వదిలి.. ఆయుదాలు విడిచి జనంలోనే కలిసిరమ్మ.. మావోయిస్టుల చరిత్ర రానున్న కాలంలో పాఠ్యపుస్తకాలకే పరిమితకానున్నదా..?

దేశంలో మావోయిస్టు, దాని అనుబంధ విప్లవ గ్రూపులను 2026మార్చి 31కల్ల కూకటివేళ్లతో పీకివేయాలన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ధిష్ట ప్రణాళికలతో చేపట్టిన ఆపరేషన్ కగార్ 1, ఆపరేషన్ కగార్ 2 రెండు సంవత్సరాల కాలంలో పాలకప్రభుత్వాలు సత్ఫలితాలనే ఇచ్చింది. అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం ఆధేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మావోయిస్టులు వనం విడిచి జనంలోకి రావాలని..

పునరవాసం కల్పిస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పెట్టిన పథకాలు మావోయిస్టులను ఎంతగానో ఆకర్షించింది. దీనికితోడు దండకారణ్యాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భద్రత బలగాలు అరణ్యాలను నలుదిక్కుల చుట్టుముట్టి డేఘా కండ్లతో పగలు, రేయి అనే తేడా లేకుండా జల్లెడ పడుతుండడంతో మావోయిస్టు దళాలకు అక్కడ పరిస్థితులు ప్రతికూలంగా మారడం.. పొరాటంలో ప్రాణాలు కోల్పోవడం తప్ప.. ఇక తుపాకి గొట్టం ద్వారా రాజ్యాధికారం ఇక రాదు.. బుల్లెట్‌ను పక్కనపెట్టి ప్రజాస్వామ్య బ్యాలెట్ వైపు మావోయిస్టు పార్టీకి చెందిన అగ్రనేతలు కేంద్ర, రాష్ట్ర కమిటీల సుప్రీమ్ నేతలు లొంగుబాటు దిశగా అడుగులు వేయడంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, కర్ణాటక లాంటి రాష్ట్రాలలో ప్రజాప్రభుత్వాలు మావోయిస్టు పార్టీ సభ్యులకు లొంగుబాట్లకు సానుకూలంగా వాతవారణం కల్పించారు.

అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, డిజిపి శివధర్ రెడ్డి, ఎస్ఐబి చీఫ్ సుమతి, గ్రేహౌండ్స్ అధికారులు విజయ్‌కుమార్, అనిల్‌కుమార్‌లు కొంతకాలం క్రితం లొంగిపోయిన మావోయిస్టులకు మంచి పునరావాసం, వారి ఆరోగ్యం, ఆర్థిక పరిస్థితి సానుకూల వాతవారణం ప్రజాస్వామ్యంపై పరిపూర్ణమైన భరోసా కల్పించడంతో లొంగిపోయిన వారిచేతనే అజ్ఞాతంలో ఉన్నవారితో సంప్రదింపులు జరిపి లొంగుబాట్లకు మార్గాలు సుగమనం చేసారు. దీనితో శనివారం 130మంది మావోయిస్టు పార్టీ నేతలు తెలంగాణ రాష్ట్ర రాజధాని హైద్రాబాద్‌లోని బంజారాహిల్స్ కమాండ్ కంట్రోల్ రూం సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో 126మంది ఆయుదాలను అప్పగించి ప్రభుత్వం ముందు లొంగిపోయారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన కేంద్ర కమిటీ నేత దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతికి చెందిన పిఎల్జిఏ మొత్తం కమిటీ సభ్యులు, ఆయన గన్‌మెన్‌లు మావోయిస్టు రాష్ట్ర కీలకనేతలు బడే చొక్కారావు, నూనే నర్సింహారెడ్డి, మల్లారెడ్డిలకు చెందిన గన్‌మెన్‌లు భద్రచాలం ప్రాంతానికి చెందిన ఇద్దరు గద్వాల ప్రాంతానికి చెందిన మరో ఇద్దరు మావోయిస్టు నేతలు, తెలంగాణకు చెందిన 30మంది మావోయిస్టులు, చత్తీస్‌ఘడ్‌కు చెందిన టెక్నికల్ కంప్యూటర్ అపరేటర్స్, సిగ్నల్ ఆపరేటర్స్ లొంగిపోయినవారిలో ఉన్నారు. ఎక్కువ మంది మావోయిస్టులు తెలంగాణ ప్రభుత్వం ముందు లొంగిపోవడం ఇక్కడి ప్రభుత్వం మావోయిస్టులకు కల్పిస్తున్న పునరవాస కార్యక్రమం అంత గొప్పదిగా భావిస్తున్నారు. ఇది ఇలా ఉండగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మావోయిస్టు రాష్ట్ర కార్యదర్శి ప్రముఖ దివంగత సినీ నటుడు కాకరాల సత్యానారయణ కూతురు మాధురి అలియాస్ షకీలతో పాటు ఎవోబి ప్రాంతానికి చెందిన మరో అగ్రనేత చలసాని నవత అలియాస్ చంద్రలు లొంగిపోవడం విశేషం. లొంగిపోయిన 130మందిలో 126 మంది మావోయిస్టులు అధునాతన ఆయుదాలు ఒక ఎల్జిఎం, ఎకె 47 31, నిస్సాస్ 21, ఎస్ఎల్ఆర్ 21లతో పాటు అనేక వివిద రకాలకు చెందిన ఆయుదాలు అప్పగించి ప్రభుత్వం ముందు లొంగిపోయారు.

**శాంతి చర్చల ద్వారానే ఎదైన సాధ్యం.. రాష్ట్ర ముఖ్యమంత్రి**

అటు దేశంలోను, ఇటు రాష్ట్రంలోను నేడు ప్రపంచ పశ్చిమాసియాలో నెలకొని ఉన్న సమస్యలు ఎమైన శాంతిచర్చల ద్వారానే ఇరువర్గాలు సామరస్యదోరణిలో శాంతియుత వాతవారణంలో ప్రతిసమస్యకు పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి లొంగిపోయిన మావోయిస్టుల ఉద్దేశించి సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో మొదటి నుండి మావోయిస్టులకు నాటి 1993

మావోయిస్టుల పునరవాస పథకాన్ని పున:రుద్ధరించి గడిచిన రెండు సంవత్సరాలుగా ఎక్కడ ఎవరికి తుపాకి గుండు పేలకుండా శాంతియుత చర్చల ద్వారానే సమస్యల పరిష్కారం దొరుకుతుందని విప్లవంతో తుపాకి గొట్టం ద్వారానే అన్ని సమస్యలు పరిష్కారం కావని, అజ్ఞాతాన్ని వీడి, ఆయుదాలు వదిలి జనజీవన స్రవంతిలోకి రావాలని తాము ఇచ్చిన పిలుపుకు ఇప్పటి వరకు రాష్ట్రంలో 721మంది ఆయుదాలు వదిలి

లొంగిపోయారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. లొంగిపోయిన వారికి రాష్ట్రంలో వారు కోరుకున్న చోట ఇంటిస్థలం, ఇండ్లు, ఆర్థికంగా పురోగతి పునరవాసం కల్పిస్తున్నామన్నారు. అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు కేంద్ర కమిటీ అగ్రనేత నాటి కొండపల్లి సీతరామయ్య తర్వాత అంతటి హోదా ఉన్న మావోయిస్టు అగ్రనేత ముప్పాల లక్ష్మణ్‌రావు అలియాస్ గణపతి తన అనుచరగణంతో జనజీవన స్రవంతిలోకి రావాలని, వృద్దాప్యంలో ఉన్న మీకు ఆరోగ్యరిత్యా వైద్యం, నివాసం అన్ని విధాల ఏర్పాట్లు చేసే బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని రాష్ట్రంలో మరో ఏడుగురు మావోయిస్టులు ఉన్నట్లు పోలీస్ ఇంటలిజెన్స్ వర్గాలు వెల్లడిస్తున్నాయన్నారు. కొద్ది రోజుల క్రితం లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలతో తాను చర్చలు జరిపానని, వారి ఆలోచన విధానాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లానని, రాష్ట్రస్థాయిలో స్వచ్ఛందంగా ఆయుదాలతో లొంగిపోతున్న మావోయిస్టులకు తెలంగాణ రాష్ట్ర పరిదిలో ఉన్న అన్ని నిబంధనలను వర్తింపజేస్తామని, వారు కోరిన విధంగా లొంగిపోయిన వారికి ఆర్థికంగా మరింత పెద్ద మొత్తంలో వెసులుబాటు కల్పిస్తామని సిఎం రేవంత్ రెడ్డి వారికి అభయం ఇచ్చారు. బుల్లెట్‌తో ఏ సమస్య పరిష్కారం కాదని, ఆయుదాలు ఉండవల్సింది.. కేవలం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రక్షణ సిబ్బంది, పోలీసుల వద్ద మాత్రమే ఆయుదాలు ఉండాలని మరెవరి చేతిలో ఆయుదాలు ఉండరాదని బుల్లెట్ ద్వారా సమస్యలు పరిష్కారం కాదని, ప్రజలు నమ్ముకున్న బ్యాలెట్ ద్వారానే మనమంత ముందుకు సాగుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లొంగిపోయిన మావోయిస్టులకు భరోసా కల్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించిన గడువు దగ్గర పడతున్నదని, మావోయిస్టులు ఎక్కడ ఉన్న స్వచ్ఛందంగా వచ్చి ప్రభుత్వం ముందు లొంగిపోవాలని, మీ ప్రాణాలకు రక్షణ తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు.

# హుజూరాబాద్ వార్త

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

శనివారం హుజురాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభమైంది. ఈ సందర్భంగా హుజురాబాద్ మండలం రాంపూర్




గ్రామ సర్పంచ్ ముషం సంగీత మాట్లాడుతూ గ్రామానికి వచ్చిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు అన్ని రకాల సౌకర్యాలు అందిస్తామన్నారు. అనంతరం జమ్మికుంట కేవీకే కో ఆర్డినేటర్ నీలం వెంకటేశ్వర రావు మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని అన్నారు. తర్వాత ఇది జీవితంలో చాలా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరా దేవి, హైస్కూల్ హెడ్ మాస్టర్ ప్రదీప్, ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ రజిత, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ సరళ, పలువురు అధ్యాపకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## పలు వార్డులలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

ప్రజా పాలన - ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా శనివారం హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని ఐదు వార్డుల్లో మున్సిపల్ అధికారులు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంను చేపట్టారు. ఈ సందర్భంగా 1,3,6,9,25 వార్డులలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా చెత్తాచెదారాన్ని తొలగించడం, మురికి కాలువలను శుభ్రం చేయడం, మోడల్ చెరువు కట్ట వెంబడి, మెట్లపై వున్నా చెత్త చెదారమును తొలగించారు. మున్సిపల్ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రత్యేక కార్యక్రమాన్ని చైర్ పర్సన్ రొంటాల సుహాసిని సందర్శించి పర్యవేక్షించారు. కాగా ఆయా వార్డుల్లో జరుగుతున్న కార్యక్రమాల్లో వార్డు కౌన్సిలర్లు మేకల స్వరూప, గందె శ్రీనివాస్, బండ సింధూజ, ఇల్లందుల సమ్మయ్య, కొండ ప్రశాంతి, కమీషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ డి. కిరణ్, ఆయా వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.



# కూచిపూడి నృత్యకళకు ప్రాణం పోస్తున్న బాదెల స్వప్న లత

## -- జమ్మికుంటలో వెలుగులీనుతున్న " జోష్విక నాట్య కళాక్షేత్రం "

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

భారతీయ సాంప్రదాయ నృత్యమైన కూచిపూడిని భావితరాలకు అందిస్తూ, గ్రామీణ ప్రాంతంలో కళా వైభవాన్ని చాటుతున్నారు నాట్య గురువు బాదెల స్వప్న లత. తనలోని ప్రతిభను నలుగురికి పంచాలనే ఉద్దేశంతో ఆమె స్థాపించిన " జోష్విక నాట్య కళాక్షేత్రం " నేడు ఎంతో మంది చిన్నారులను నృత్య కళాకారులుగా తీర్చిదిద్దుతోంది. చిన్నప్పటి నుండే నృత్యంపై మక్కువ పెంచుకున్న స్వప్న లత, ప్రముఖ నాట్య గురువులు శాంతి మోహన్, మధు నిర్మలల శిక్షణలో కూచిపూడిలో పట్టు సాధించారు. చదువుతో పాటు నృత్యాన్ని సమాంతరంగా సాధన చేస్తూ, అనేక ప్రదర్శనల ద్వారా తన తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు గర్వకారణంగా నిలిచారు.

**-- విదేశీ వేదికలపై తెలుగు నృత్యం....**

వివాహం తర్వాత తన భర్త అందించిన ప్రోత్సాహంతో నాట్య ప్రస్థానాన్ని మరింత వేగవంతం చేశారు. కేవలం దేశీయంగానే కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో మలేషియా వంటి దేశాల్లో కూడా తన నృత్య ప్రదర్శనలతో తెలుగు వారి కీర్తిని చాటారు. అలాగే గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్





కూచిపూడి కళా వైభవంలో పాల్గొని ప్రత్యేక గుర్తింపు పొందారు.

**-- దేవాలయాల్లో నృత్య నీరాజనాలు...**

జోష్విక నాట్య కళాక్షేత్రం ఆధ్వర్యంలో శిక్షణ పొందిన సుమారు 50 మంది విద్యార్థులు దేశంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో ప్రదర్శనలు ఇచ్చారు. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆస్థాన మండపం, భద్రాచలం సీతారామచంద్ర స్వామి ఆలయం, వేములవాడ రాజన్న సన్నిధి, శ్రీశైల క్షేత్రం, వరంగల్ భద్రకాళి అమ్మవారి బ్రహ్మోత్సవాలు, స్వర్ణగిరి ఆలయం, ప్రతి ఏటా ఎన్టీవీ ఆధ్వర్యంలో జరిగే కోటి దీపోత్సవం, ప్రస్తుతం జమ్మికుంట కేంద్రంగా శిక్షణ ఇస్తూ, స్థానిక చిన్నారుల్లో ఉన్న కళా తృష్ణను వెలికితీస్తూ కూచిపూడి వారసత్వాన్ని స్వప్న లత కాపాడుతున్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



మహిళలతో ఎమ్మెల్యే విజయరమణారావు

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సృష్టికి మూలం అమ్మ అని, ఆకాశంలో సగం అవకాశాల్లో సగం అనే నినాదంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. ప్రతి మహిళను కోటీశ్వరురాలిని చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, రాజకీయ, పాలన రంగాల్లో మహిళలు తమ ప్రతిభను చాటుతున్నారని కొనియాడారు. మెప్మా మహిళా సోదరీమణులకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా ఎదగాలని, సమాజంలో వారి సేవలు గుర్తించదగ్గవని వివరించారు. అనంతరం మున్సిపాలిటీ తరపున పది లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన మూడు ట్రాక్టర్ ట్రాలీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, వైస్ చైర్‌పర్సన్ ముస్కాన్ నాజ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూర మల్లారెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో నేడు హెచ్‌పివి వ్యాక్సినేషన్ ప్రారంభం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రమోద్‌కుమార్

పెద్దపల్లి జిల్లాలో 14 ఏళ్ల బాలికల కోసం హెచ్‌పివి (హ్యూమన్ పాపిలోమా వైరస్) సింగిల్ డోస్ వ్యాక్సిన్ కార్యక్రమం రేపు ప్రారంభం కానుంది. గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఈ వ్యాక్సిన్ ఎంతో కీలకమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ తెలిపారు. కార్యక్రమ ప్రారంభం నేపథ్యంలో జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఇతర వైద్య అధికారులతో ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రితో పాటు రామగుండం జనరల్ ఆసుపత్రి, మంథని, సుల్తానాబాద్‌లోని సి.హెచ్.సి. కేంద్రాల్లో ఈ టీకా అందుబాటులో ఉంటుంది. జిల్లాలోని 14 ఏళ్ల బాలికలు తమ వయస్సును ధృవీకరించే ఐ.డి కార్డుతో, తల్లిదండ్రులను వెంట తీసుకుని రావాలని సూచించారు. తల్లిదండ్రుల సమ్మతితోనే టీకా వేయడం జరుగుతుంది. వ్యాక్సిన్ వేయించుకునే బాలికలు ఖాళీ కడుపుతో కాకుండా ఆహారం తీసుకుని రావాలని, టీకా తర్వాత అరగంట ఆసుపత్రిలోనే వేచి ఉండాలని డాక్టర్ ప్రమోద్ కుమార్ పేర్కొన్నారు. పెద్దపల్లి ప్రధాన ఆసుపత్రిలో మూడు నెలల పాటు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వ్యాక్సినేషన్ కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి. శ్రీరాములు, డాక్టర్ బి. కిరణ్ కుమార్, పెడియాట్రిషియన్లు డాక్టర్ రవీందర్, డాక్టర్ నరేష్, డాక్టర్ శరత్ కుమార్, డాక్టర్ శివాణి, స్టాటిస్టికల్ అధికారి సాలమ్మ, వి.సి.సి.ఎం. అఖిల పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

ఎమ్మెల్యే విజయ రమణారావు..

**26.50 లక్షలతో హెల్త్ సెంటర్ ప్రారంభం**

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుందని ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ మండలం అల్లిపూర్ గ్రామంలో శనివారం 26.50 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక హెల్త్ సెంటర్‌ను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా 30 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకే హెల్త్ సెంటర్లు నిర్మిస్తున్నామని తెలిపారు. రేగడి మద్దికుంట, అల్లిపూర్, మియాపూర్ గ్రామాల ప్రజలకు సౌకర్యంగా ఉండేందుకు ఈ సెంటర్ నిర్మించామని చెప్పారు. గతంలో నిధులు లేక నిరుపయోగంగా ఉన్న పాత హెల్త్ సెంటర్‌ను 6.50 లక్షల రూపాయలతో మరమ్మతు చేసినట్లు తెలిపారు. గత రెండు సంవత్సరాల్లో అల్లిపూర్ గ్రామంలో కోటి 40 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. త్వరలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా 20 లక్షల రూపాయలతో రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సర్పంచ్ కోదాటి సాయికిరణ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక సతీష్, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లిలోని గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి డీఐఈఓ కల్పన, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాజమని, టాస్క్ రీజనల్ ఆఫీసర్ కౌసల్య, డీడబ్ల్యూఓ శ్యామల, గాయత్రీ విద్యానికేతన్ కరస్పాండెంట్ రజనీ దేవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అతిథులందరూ కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం మహిళా సాధికారత, సమాజ నిర్మాణంలో స్త్రీల పాత్రపై అతిథులు ప్రేరణాత్మక ప్రసంగాలు చేశారు. విద్యార్థినులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా మహిళా ప్రతిభను చాటి చెప్పారు. ఈ సందర్భంగా డీఐఈఓ కల్పన మాట్లాడుతూ, కళాశాల నిర్వహిస్తున్న తీరును, విద్యార్థుల ప్రతిభను అభినందించారు. కళాశాల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్, ఆయన సతీమణి రజనీ దేవి ముఖ్య అతిథులను, కళాశాల మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జే. రవీందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఐ రాజమణి

## పెద్దపల్లి వార్త

# ఘనంగా మహిళా దినోత్సవం

**-శ్రీరామ విద్యానికేతన్‌లో వైద్య శిబిరం**

గోదావరిఖని, ప్రభాతవార్త:



కార్పొరేటర్లను సన్మానిస్తున్న పాఠశాల యాజమాన్యం

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అడ్డుకుంటపల్లిలోని శ్రీరామ విద్యానికేతన్ పాఠశాలలో ఎన్పైపి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్లు ఎస్. నారాయణ, అజయ్ లు సుమారు 200 మంది విద్యార్థినులు, ఉపాధ్యాయులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన కార్పొరేటర్లు మేకల శారద యాదవ్, మేకల సమ్మయ్య యాదవ్ దంపతులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. అనంతరం విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు ఏలేశ్వరం వెంకటేశ్వర్లు, పాఠశాల కరెస్పాండెంట్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. మహిళల రక్షణకు చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలని, ఆడపిల్లల చదువును ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ఎన్పైపి రాష్ట్ర అధ్యక్షులు కె. యాదవ రాజు పర్యవేక్షణలో జరిగింది

# ఏఈవోలపై పని ఒత్తిడి తగ్గించాలి

జిల్లా వ్యవసాయ అధికారికి వినతి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

రాష్ట్రంలోని వ్యవసాయ రంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఏఈవోలపై పని భారం తగ్గించాలని జిల్లా ఏఈవోలు కోరారు. ఫర్టిలైజర్ బుకింగ్ యాప్, పీఎం కిసాన్, రైతు భీమా, ప్రకృతి వ్యవసాయం, రైతు విశిష్ట కార్డు వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తూ, రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు తాము నిరంతరం శ్రమిస్తున్నామని వారు పేర్కొన్నారు. ఇప్పటికే అనేక బాధ్యతలతో సతమతమవుతున్న తమపై, అదనంగా డిజిటల్ పంటల సర్వే వెరిఫికేషన్ వంటి పనుల భారం మోపడం సరికాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బ్రాహ్మణపల్లి రైతు వేదికలో జిల్లా వ్యవసాయ అధికారిని శనివారం కలిసి ఏఈవోలు వినతి పత్రం సమర్పించారు. డిజిటల్ పంటల సర్వే వెరిఫికేషన్ పనుల నుంచి తమకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. రైతులకు మరింత నాణ్యమైన, మెరుగైన సేవలు అందించాలంటే ఏఈవోల పని ఒత్తిడిని తగ్గించడం తప్పనిసరి అని వారు స్పష్టం చేశారు.

# రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపిక

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



పోటీలకు ఎంపికైన శ్రీహన్ష్

ఈనెల 2న ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి ఆర్చరీ పోటీలలో అండర్10, అండర్ 13, అండర్15 విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో అండర్10 విభాగంలో మండలంలోని పెగడపల్లి గ్రామంలో ఉన్న సన్‌షైన్ పాఠశాల విద్యార్థి కోడారి శ్రీహన్ష్ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. గెలుపొందిన విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేసి, రాష్ట్రస్థాయి పోటీలలో కూడా మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

# కెసిఆర్ కప్ కు బహుమతులు అందజేసిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు

**గంగాధర,ప్రభాత వార్త :**

మండలంలో గత నెల రోజుల నుండి ఉమ్మడి కరీంనగర్ జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ను ఎడ్ల అనిల్ అనుష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు . దీంట్లో 90 జట్లు పాల్గొనగా శనివారం రోజున ఫైనల్ మ్యాచ్ కి సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పాల్గొని బహుమతులు అందజేశారు మొదటి బహుమతి మల్యాల, రెండవ బహుమతి గంగాధర క్రికెట్ అసోసియేషన్,మూడవ



బహుమతి శ్రీహరి సోల్జర్స్, నాలుగో బహుమతి రామడుగు రాయల్స్,గా నిలిచారు ఇక్కడ కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకేరవి శంకర్, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ , బీఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణ రావు,వీర్ల వెంకటేశ్వరరావు, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు రాగూర్, క్రీడాకారులు ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు

## భూ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెక్కులు అందజేత

**రామడుగు, ప్రభాతవార్త :**



కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్ నిర్మాణం లో భాగంగా భూమి కోల్పోయిన భూ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద మంజూరైన చెక్కులను శనివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నిర్వాసితులకు అందజేశారు. రామడుగు మండలంలోని దేశరాజుపల్లి గ్రామంలో కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్ లో గతంలో భూమి, ఇండ్లు కోల్పోయారు.ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద పునరావాసం, నష్ట పరిహారం అందించాలని, అధికారులకు, చుట్టూ తిరిగి మొరపెట్టుకున్న, ఏండ్లు గడిచాయి.ఈ మేరకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద నష్ట పరిహారం మంజూరు కావడంతో నిర్వాసితులకు ఊరట లభించింది.కాగా మంజూరైన చెక్కులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఆర్డీవో మహేశ్వర్ 22మంది భూ నిర్వాసితులకు కోటి 67 లక్షల నలుబై రెండు వేల చెక్కులు అందజేశారు.అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ త్వరలో నే ఇళ్ల స్థలాల పట్టాలను అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎల్కపెల్లి దేవమ్మ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎలుక పల్లి లచ్చయ్య,మాజీ సర్పంచ్ కోల రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు జవ్వాజి హరీష్, తహశీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీవో రాజేశ్వరి,ఉప సర్పంచ్ ఎండీ హైదర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మాడుగుల రత్నాకర్ రెడ్డి, నాయకులు, అమీరిశెట్టి సుధాకర్, దొబ్బల ఎల్లేష్ కుమార్, పొన్నం కనకయ్య గౌడ్, వెలుముల కొమురయ్య, ఎగుర్ల కనకయ్య, ముదుపు వేణు,బండారి మధు,వార్డు సభ్యులు,భూ నిర్వాసితులు పాల్గొన్నారు

## కొండగట్టులో భూనిర్వాసితులతో అడిషనల్ కలెక్టర్ సమావేశం

**మల్యాల ప్రభాతవార్త**

మల్యాల మండలం, కొండగట్టు గౌడ సంఘ భవనంలో శుక్రవారం జాతీయ రహదారి ( ఎన్ హెచ్ 563) విస్తరణ నిర్మాణం కోసం సేకరించిన భూముల కు సంబంధించిన పలువురు భూ నిర్వాసితులతో జగిత్యాల అడిషనల్ కలెక్టర్ బిఎస్ లతా ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా జాతీయ రహదారి లో భాగంగా భూములు కోల్పోయిన పలువురి సందేహాలకు అవగాహన కల్పించారు, మల్యాల తహసిల్దార్ వసంత, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతి, ముత్యంపేట సర్పంచ్ ఆదిరెడ్డి, పాల్గొన్నారు



## అల్ఫోర్స్ లో ఘనంగా వీడ్కోలు వేడుకలు

**రామడుగు, ప్రభాతవార్త :**



రామడుగు మండలం గోపాలరావుపేట అల్ఫోర్స్ పాఠశాలలో శనివారం వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు ఏర్పాటు చేసి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు పాఠశాలకు పేరు తీసుకురావాలని అన్నారు. రాబోయే రోజుల్లో భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండాలని ఆకాంక్షి ంచారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆటపాటలతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**చొప్పదండి ప్రభాతవార్త:**



పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ తోడేటి మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆటపాటలతో ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా మహిళలకు పలు క్రీడలను నిర్వహించి బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా చైర్పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని సూచించారు ఈ సందర్భంగా మహిళలను ఘనంగా సన్మానించారు గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్ కొట్టే సునీత అశోక్ పండ్లూరి అనూష శ్యామ్ కుమార్ కొత్త సుమలత గంగారెడ్డి ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్ జిట్ట మంగ కుమార్ చిల్ల అర్చన శ్రావణ్ కుమార్ పురపాలక సంఘం మేనేజర్ ప్రశాంత్ కుమార్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శివాని ఇన్చార్జి శానిటేషన్ ఇన్స్పెక్టర్ ఎం అంజయ్య పలువురు మున్సిపల్ సిబ్బంది అంగన్వాడి సిబ్బంది ఆశ వర్కర్లు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు

## పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ మహిళా దినోత్సవం

**మల్యాల ప్రభాతవార్త**

మల్యాల మండల కేంద్రంలో శుక్రవారం మేజర్ గ్రామ పంచాయతీ వార్డు నెంబర్ గాండ్ల జ్యోతి వేణు ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం తో పాటు, ముందస్తు మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఏర్పడిన కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి రాము హాజరయ్యారు, టెన్త్ విద్యార్థులు పరీక్షలు అంటే భయం వీడి పట్టుదలతో చదివి, ఉత్తమ మార్కులు సాధించే తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు, కేవలం పదవ తరగతి పరీక్షలకే పరీక్ష కాదని జీవ్నిత లో ఎన్నో పరీక్షలను ఎదుర్కొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన సూచించారు, ప్రముఖ సైకాలజిస్ట్ అడ్డిగ శ్రీనివాస్ విద్యార్థులకు పరీక్షల హాజరయ్యేందుకు విద్యార్థులు తీవ్రంగా ఆలోచించకుండా సంసిద్ధంగా ఉండాలని, భయం వీడి పరీక్షల రాయాలని అన్నారు,ఇదిలా ఉండగా, మహిళ దినోత్సవం పురస్కరించుకొని మహిళ పారిశుద్ధ్య కార్మికులు, అంగన్వాడి టీచర్ ఆశా వర్కర్లు ఐకెపి వివో లకు హ్యాండ్ బ్యాగ్స్, కాటన్ టవల్, టోపీలను వార్డు సభ్యులు జ్యోతి అందజేశారు,

# చొప్పదండి వార్త



## విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకొని విజయాలను సాధించాలి

### సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త:**



విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకొని విజయాన్ని సాధించే దిశగా శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి విద్యాసంస్థల డైరెక్టర్ స్వప్న అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్లు నిర్వహించినా అనంతరం ఆయన మాట్లాడారు ప్రతి విద్యార్థి ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలని ఆధ్యాత్మిక చింతన కలిగి ఉంటే విజయం సిద్ధిస్తుందని అన్నారు పదవ తరగతి దశ చాలా కీలకమైనదని ప్రతి విద్యార్థి మంచి మార్కులను సాధించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పేరు తేవాలని సూచించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి సాంప్రదాయబద్ధంగా సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి డైరెక్టర్ దాసరి స్వప్న లను సాంప్రదాయ బద్ధంగా ఆలయంలో సన్మానించి ఆశీర్వచనాలను అందజేశారు అనంతరం విద్యార్థులందరికీ ఆశీర్వచనాలను అందజేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో సిద్ధార్థ విద్యా సంస్థల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## రేవెల్లిలో మహిళా దినోత్సవం వేడుకలు

**చొప్పదండి ప్రభాతవార్త:**



మండల పరిధిలోని రేవెల్లి గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు ఈ మేరకు గ్రామ సర్పంచ్ బందారపు అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు.గ్రామ కార్యదర్శి గంగ జమున , మహిళా వార్డు సభ్యులకు ప్రభుత్వ పాఠశాల మహిళా టీచర్లకు సిఎ గ్రూప్ లీడర్లకు గ్రామంలోని మహిళా నాయకురాలకు శాలువాతో సన్మానించారు .రాజకీయంగా ఆర్థికంగా మహిళలు ఎదగాలని సర్పంచ్ అజయ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇరుగురాల అంజయ్య కార్యదర్శి గంగాజమున వార్డు సభ్యులు కొత్తూరి ప్రవీణ్ ఇరుగురాల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**మల్యాల ప్రభాతవార్త**



మల్యాల మండలం లోని గుడి పేట, గొల్లపల్లి లో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను శుక్రవారం సాయంత్రం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు, అంతేకాకుండా పరిధిలోని కొండగట్టులో నిర్మించతలపెట్టిన మహిళా సంఘం భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు,

# కలలను సాకారం చేసుకునేందుకు కష్టపడి చదవాలి

**- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేములవాడ, ప్రభాతవార్త:**
విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకునేందుకు కష్టపడి చదివి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. వేములవాడలోని గౌతమ్ మోడల్ స్కూల్ 14వ వార్షికోత్సవ వేడుకలకు శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోనే వ్యక్తిత్వ వికాసం సాధ్యమని, చదువుతోపాటు క్రమశిక్షణ, విలువలను అలవరుచుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ బాధ్యతాయుతంగా పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ నియోజక వర్గానికి రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను మంజూరు చేశారని తెలిపారు. ఇందులో



ప్రపంచ స్థాయి సౌకర్యాలుంటాయని, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ తరహాలో పాఠశాలలను నెలకొల్పుతున్నామని వెల్లడించారు. అధునాతన సాంకేతికతతో యువతకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులున్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**సిఐటియు జిల్లా కార్యదర్శి ఎగమంటి ఎల్లారెడ్డి**

**ప్రభాతవార్త కోనరావుపేట:**
గ్రామపంచాయతీ కార్మికుల ఉద్యోగ భద్రత కల్పించాలి అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎగమంటి ఎల్లారెడ్డి అన్నారు మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీసులో ఏపీఓకి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికుల వేతనాలు పంచాయతీల ద్వారానే చెల్లించాలని మార్చి 2న జారీ చేసిన మెమోను రద్దు చేయాలన్నారు. పంచాయతీ సిబ్బందిని పీఆర్సీ పరిధిలోకి తీసుకు రావాలని, గ్రీన్‌ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దుతూ గ్రామీణ ప్రాంతా లలో ఎలాంటి అంటువ్యాధులు, అనారోగ్యా సమస్యలు రాకుండా ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ పంచాయతీ కార్మికులు సేవలందిస్తు న్నారన్నారు.



ఏపిఓకు వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వస్తే గ్రామపంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా, కనీస వేతనాలు అందజేస్తామని హామీ ఇచ్చి అమలు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కమిటీ సభ్యులు బత్తుల రమేష్, దేవయ్య, నర్సయ్య, రాజు, గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారంలో పారిశుధ్యం పై అవగాహన

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త:**



వేములవాడ రూరల్ మండలంలోని బొల్లారం గ్రామంలో 7 8 వార్డులలో పారిశుధ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు బొల్లారం గ్రామ సర్పంచ్ సౌజన్య మల్లికార్జున్ పారి శుద్ధం అంటే మన చుట్టూ ఉన్న పరిసరాలను జీవన విధానాన్ని శుభ్రంగా ఉంటే అనేక రకాల వ్యాధులను నివారించవచ్చు సంక్రమణ వ్యాధులను తగ్గిస్తుంది పరిశుభ్రమైన వాతావ రణం కలిగిస్తుంది.మురుగుదొడ్లను సరిగ్గా శుభ్రం చేసుకోవాలి ప్లాస్టిక్ విధానాన్ని తగ్గించాలి అన్ని విషయాలు సర్పంచ్ సౌజన్య శుభ్రత ఆరోగ్యమని తెలిపారు చెత్తను ప్రత్యేక డస్ట్ బీన్లో వేయాలని మరియు నిలువ నీరు ఉండకుండా దోమలు పెరగకుండా ఉండాలని పబ్లిక్ ప్రదేశాలను శుభ్రంగా ఉంచాలని వారు పేర్కొన్నారు బొల్లారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దడమే మా యొక్క ఆలోచనని వారు పేర్కొన్నారు ఇందులో భాగంగా వార్డు సభ్యులు గ్రామ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు సర్పంచ్ సౌజన్య మల్లికార్జున్ ఉప సర్పంచ్ జావిద్ తదితరులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**రుద్రంగి ప్రభాత వార్త:**రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాలలో ముందస్తు అంతర్జాతీయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ హరినాథ్ మాట్లాడుతూ.. మహిళలు లేనిది మనవడ లేదని ఈరోజుల్లో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో కరెస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగ నరసయ్య, పదాల సురేష్ , మహిళ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మహిళా అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**చందుర్తి ప్రభాతవార్త:**



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ విప్

మహిళ అభివృద్ధి దిశగా ప్రభుత్వం పని చేస్తుందని, మహిళా అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.శనివారం చందుర్తి మండలం మూడపల్లి,కట్టలింగంపేట, తిమ్మా పూర్, రామన్నపేట గ్రామాల్లో పలు అభివృద్ధి పనుల కు ఆయన శంకు స్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులను చేయడానికే వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం ఇస్తుందని అన్నారు.రాష్ట్రంలో రూ.26వేల కోట్ల ను మహిళ సంఘాల కు వడ్డీ లేని రుణాలను ఇచ్చిందని అన్నారు.ప్రతి వివో సంఘానికి రూ.20లక్షలు ఎలాంటి షరతులు లేకుండా ఇస్తుందని తెలిపారు. మహిళ శక్తి భవ నానికి రూ. 10లక్షలు మంజూరు జరిగింది వెంటానే పనులు ప్రారంభిం చాలని సూచించారు.అదేవిధంగా మూడపల్లి బ్రిడ్జి పనులు నిర్మాణం ప్రారంభం కాకపోవడంతో బండ రాయి ని తొలగించడానికి పోలీసుల అనుమతి కావాలని కోరడంతో వెంటానే ఎస్పీ తో మాట్లాడారు.త్వరలో పనులు ప్రారంభం అవుతాయని.తెలిపారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి, వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం ఎంపీడీఓ రాధ,పి.ఆర్ డిఈఈ పావని, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, మూడపల్లి సర్పంచ్ చిలుక మల్లీశ్వరి అంజిబాబు తో పాటు తిమ్మాపూర్, రామన్నపేట కట్ట లింగంపేట గ్రామాల సర్పంచ్ లు శంకర్,భారతి నగేష్, అవారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త



# పాత పెన్షన్ సాధనకు హైదరాబాద్ తరలిన 2003 డిఎస్సి ఉపాధ్యాయులు

**చందుర్తి ప్రభాతవార్త:**



హైదరాబాద్ వెళ్తున్న ఉపాధ్యాయులు

పాత పెన్షన్ సాధనకు 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు శనివారం హైదరాబాద్ తరలి వెళ్లారు, ఉద్యోగాలు సాధించి 20 సంవత్సరాలు గడుస్తున్న ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో ప్రభుత్వానికి తమ ఆవేదన తెలపడానికి 2003 డిఎస్సి ఉపాధ్యాయులు 3000 మందికి పైగా తరలిరాగా రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి 100 మంది ఉపా ధ్యాయ సంఘం జిల్లా కన్వీనర్ ఎడ్ల కిషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు హైదరాబాద్‌లో ఇందిరా పార్కులో మహా విజ్ఞాపన సభను నిర్వహిం చారు, ఈ మహా సభలో పాల్గొని ఉపాధ్యాయుల ఐక్యతను, పాత పెన్షన్ ఆవశ్యకత పట్ల, ఉన్నటువంటి పట్టుదలను తెలియజేశారు...2004 సెప్టెంబర్ ఒకటవ తేదీ లోపు నోటిఫికేషన్,రాత పరీక్షలు , ఫలితాలు విడుదల చేసినప్పటికీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నియామక ప్రక్రియ ఆలస్యం కాబడి కొత్త పెన్షన్ విధానం లోకి బలవంతంగా నెట్టి వేయబడ్డామని,కేంద్ర ప్రభుత్వ మెమో నం 57/4,57/5 తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు ఆధారంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకుని వెంటనే 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కన్వీనర్ ఎడ్ల కిషన్,కోశాధికారి వంగ తిరుపతి, కో కన్వీనర్లు అంబటి శంకర్, గుర్రం మల్లారెడ్డి, మధుసూదన్ ,పులి రాంగోపాల్, మల్లిఖార్జున్ ,శ్రీనివాస్ సంధ్య ,పద్మ ,భాగ్యలక్ష్మి స్వరాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**వేములవాడ, ప్రభాతవార్త:**



గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారికి నూతన వస్త్రాలు అందజేశారు. ప్రభుత్వం పేద ప్రజలకు గృహ స్వప్నాన్ని నెరవేర్చే లక్ష్యంతో చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అనేక కుటుంబాలు సొంతింటి సంతోషాన్ని పొందుతున్నాయని వారు పేర్కొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన

**చందుర్తి ప్రభాతవార్త**
చందుర్తి మండలం కట్టలింగంపేట గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఎంపీడీవో రాధ, గ్రామ సర్పంచి అవారి రమేష్ శనివారం అన్నప్రాసన చేయించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు



అన్నప్రాసన, జన్మదిన వేడుకలు, అక్షర భ్యాసం కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు,ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి ప్రత్యేక కృషి చేస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యెల్ల దశరథం అంగన్వాడి ఉపాధ్యాయురాలు మంజుల పిల్లల తల్లులు పాల్గొన్నారు.

మంథని వార్త

## సివిల్ ర్యాంకర్ తల్లిదండ్రులకు ఘన సన్మానం

రామగిరి ప్రభాతవార్త: రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన సివిల్ ర్యాంకర్ గుడెల్లి సృజన తల్లిదండ్రులు గుడెల్లి రాజేశం రాణి దంపతులను శనివారం పెద్దపెల్లి జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల రామ్మూర్తి ఆధ్వర్యంలో వారిని శాలువా పూలమాలల తో సన్మానించి బోకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలి సింగరేణి కుటుంబానికి చెందిన సృజన దేశంలోనే 55వ ర్యాంకు సాధించి రాష్ట్రానికి పెద్దపల్లి జిల్లాకు ఆదర్శంగా నిలిచిందని పద్మశాలి సంఘం పక్షాన గుడెల్లి సృజన మరియు వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సాయిరి



సన్మానిస్తున్న దృశ్యం

మహేందర్, కొలిపాక సత్యనారాయణ, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మేరుగు యాదగిరి, ఎల్లె రామ్మూర్తి, కామణి రాజేశం, మెండ రాజమౌళి, బండి రాజనర్సు, వేముల సతీష్, దొంతుల రవీందర్, ఆడెపు వైకుంఠం, వలస చందు పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారం మండల అభివృద్ధికి రూ.1.10 కోట్ల నిధులు మంజూరు

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో సిసి రోడ్లు, మౌలిక వసతుల కల్పన కోసం ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.10 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఈ నిధులతో అడవి శ్రీరాంపూర్, కేసనపల్లి, దడియ పూర్, హరిపురం, మారుపల్లి, జిల్లలపల్లి, సీతంపేట, ఇప్పలపల్లి, ముత్తారం, పోతారం, మచ్చుపేట, లక్కారం, ఖమ్మంపల్లి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఈ నిధుల మంజూరుపై ముత్తారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు బియ్యాని శివకుమార్ హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌లమందరం కృషి చేస్తామన్నారు.

## బిట్టుపల్లి గ్రామ అభివృద్ధికి రూ.5 లక్షలు మంజూరు

### మంత్రి శ్రీధర్ బాబుకు సర్పంచ్ కృతజ్ఞతలు

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలంలోని బిట్టుపల్లి గ్రామ పంచాయతీ అభివృద్ధి పనుల కోసం రూ.5 లక్షలు మంజూరు చేయడం పట్ల గ్రామ సర్పంచ్ పోగుల లావణ్య మహేందర్ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ పోగుల లావణ్య మహేందర్ మాట్లాడుతూ గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఈ నిధులు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామంలోని రోడ్లు,ఇతర అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఈ నిధులను వినియోగిస్తామని తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలను గుర్తించి అభివృద్ధికి సహకరిస్తున్న మంత్రి శ్రీధర్ బాబుకు గ్రామ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు.

## పట్టణ పరిశుభ్రత ప్రధాన ధ్యేయం

### మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్

మంథని ప్రభాతవార్త:



మంథని పట్టణ పరిషత్ కోసం పాలకవర్గం ప్రత్యేక శ్రద్ధ చూపెడుతుందని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణంలోని శ్రీపాద కాలనీలో ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా శ్రీపాద కాలనీ లో సానిటేషన్ డ్రైవ్ ,మురికి కాలువలు, బోర్ల మరమ్మతులు, రోడ్లు పరిసరాలను శుభ్రం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ తో పాటు వార్డు కౌన్సిలర్ తో పాటు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఖమ్మంపల్లి కార్యదర్శిపై ఫిర్యాదు

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిపై డిపిఒకు గ్రామానికి చెందిన తీర్థాల కొమురయ్య ఫిర్యాదు చేశారు. తాను పంచాయతీకి సంబంధించిన వివరాల కోసం 2025 మే నెలలో సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) కింద దరఖాస్తు చేసుకున్నానని, నిబంధనల ప్రకారం, 268 పేజీల సమాచారం కోసం అవసరమైన రూ. 536 ఫీజును 2025 జూన్ 19న బ్యాంకు చలానా ద్వారా చెల్లించినట్లు ఆయన తెలిపారు. సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేస్తే తనకు సమాచారం ఇవ్వకుండా గ్రామ కార్యదర్శి బెదిరింపులకు పాల్పడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే గ్రామ కార్యదర్శిపై చర్యలు తీసుకొని, తాను దరఖాస్తు చేసుకున్న ఆర్‌టిఐ సమాచారాన్ని ఇవ్వాలని కోరారు.

## మహిళల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు

### మహిళలు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఎదగాలి

### ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు

రామగిరి ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని కమాన్ పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు అన్నారు. శనివారం కమాన్ పూర్ మండలంలోని రొంపి కుంట గ్రామంలో అంగన్వాడి టీచర్ గుమ్మడి శారద ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ముందస్తు నిర్వహించారు. మహిళలకు శ్రీమంతాన్ని తహసిల్దార్ వాసంతి చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు తహసిల్దార్ ముస్త్యాల వాసంతి హాజరయ్యారు. ఈ సందర్భంగా వైనాల రాజు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని ఇందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు, గ్యాస్ లో సబ్సిడీ, ఉచిత కరెంటు, స్వశక్తి గ్రూపుల మహిళలకు ఆర్టీసీ బస్సులను ఇవ్వడం జరుగుతుందని అన్నారు. తహసిల్దార్ వాసంతి మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా రాజకీయాల్లో ఉద్యోగాల్లో, అన్ని రంగాల్లో రాణించాలని పేర్కొన్నారు. ఎందరో మహిళలు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఎదిగిన వారు ఉన్నారని ప్రతి మహిళ విద్య అభ్యసించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ శ్యామ్ సుందర్ గౌడ్, ఆర్ ఐ స్రవంతి, కార్యదర్శి యూనిస్ తో పాటు వార్డు సభ్యుడు అనిల్, అంగన్వాడి కార్యకర్తలు లక్ష్మీ ,రజియా పాల్గొన్నారు.

## మంథని మున్సిపల్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు

మంథని ప్రభాతవార్త:



మహిళా కౌన్సిలర్లను, ఉద్యోగులను సన్మానిస్తున్న దృశ్యం

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక భాగంగా శనివారం మహిళా దినోత్సవ వేడుకలను మంథని మున్సిపాలిటీ కార్యాలయములో చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా కౌన్సిలర్స్, మహిళా ఉద్యోగులు, మెప్మా, ఆర్‌పిలను శాలువాలు కప్పి గిఫ్ట్ లు ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ కమీషనర్ ఎన్.మనోహర్ ,పాలక సభ్యులు మద్దికట్ల స్రవంతి, పోతరబోయిన శ్రీలత, జంబోజు శ్రీమతి, లైశెట్టి రజిత, మారుపాక నిహారిక, వేముల లక్ష్మి, యెల్లంకి వంశీధర్, మున్సిపల్ మహిళా సిబ్బంది, మెప్మా ఆర్.పి లు తదితరులుపాల్గొన్నారు.

## సృజన పట్టుదల కృషి యువతకు ఆదర్శం

### యూపీఎస్సీ లో 55వ ర్యాంక్ సాధించిన సృజనకు మంత్రి శ్రీధర్ బాబు అభినందనలు

రామగిరి ప్రభాతవార్త:

దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన యూపీఎస్సీ పరీక్షలో అఖిల భారత స్థాయిలో 55వ ర్యాంక్ సాధించిన గుడెల్లి సృజన పట్టుదల కృషి యువతకు ఆదర్శమని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అభినందించి కొనియాడారు. శనివారం రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీలో నివాసం ఉంటున్న సృజన కుటుంబ సభ్యులతో పన్నూర్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్ ద్వారా వీడియో కాల్‌లో మంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా సృజనను ప్రత్యేకంగా అభినందించిన మంత్రి, ఆమె కృషి, పట్టుదల మరియు లక్ష్యసాధన యువతకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. యూపీఎస్సీ వంటి అత్యంత కఠినమైన పరీక్షలో అఖిల భారత స్థాయిలో మంచి ర్యాంక్ సాధించడం గొప్ప విషయం అని తెలిపారు. భవిష్యత్తులో ఆమె మరింత ఉన్నత స్థానాలను అధిరోహించి దేశానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. అనంతరం సృజన తల్లిదండ్రులు రాజేశం, రాణిలతో ఫోన్‌లో మాట్లాడిన మంత్రి, వారి కుటుంబ సభ్యులను అభినందించారు. మంథని జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో చదివిన తమ కుమార్తె ఈ స్థాయికి చేరుకోవడం కుటుంబానికి ఎంతో గర్వకారణమని సృజన తల్లిదండ్రులు తెలిపారు.



## ప్రభుత్వ పాఠశాలలో ఇంకుడు గుంత పనులు ప్రారంభం

**రామగిరి ప్రభాతవార్త:** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో శనివారం ఇంకుడు గుంత పనులను సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, రామగిరి ఎంపీటీ మూల సమ్మి రెడ్డి లు ప్రారంభించారు. వృధాగా నీరు పోకుండా ఉండేందుకు వీటిని ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాద్రపు.ప్రవళిక ప్రశాంత్, పంచాయతీ సెక్రెటరీ గంగుల సంతోష్, పాఠశాల హెచ్ ఎం బుర్రి శ్యామ్, స్థానిక నాయకులు సందవేన కుమార్, పానుగంటి ప్రశాంత్, భోగే.సతీష్, మేడకొండ తిరుపతి, పంచాయతీ సిబ్బంది కొండ శంకర్, ఖండే. సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఓపెన్ జిమ్ కోసం ఏర్పాట్లు

మంథని ప్రభాతవార్త:

మంథని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శిథిలావస్థలో ఉన్న భవనం స్థానంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడానికి శనివారం శిథిలావస్థలో ఉన్న భవనాన్ని నెలకూల్చారు. ఓపెన్ జిమ్ ఏర్పాటు కోసం మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ ప్రత్యేక చొరవ చూపి ఈ శిథిలావస్థలో ఉన్న భవనాన్ని నేల కూల్చి ఆస్థానంలో రెండు మూడు రోజుల్లో నూతన జిమ్ ఏర్పాటు చేయనున్నట్లు చైర్మన్ తెలిపారు. ప్రస్తుతం జూనియర్ కళాశాల మైదానంలో ఉన్న జిమ్ మహిళల కోసం కేటాయించడం మూలంగా పురుషుల కోసం ప్రత్యేకంగా ఈ జిమ్ ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



## ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

ఎండపల్లి ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎండపల్లి నందు, అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాశెట్టి రవీందర్ రెడ్డి, ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. మహిళా సాధికారత, సమాజ, అభివృద్ధిలో దేశ అభివృద్ధిలో వారి ఎదుగుదల వారి పాత్ర భావితరాలకు వారి స్ఫూర్తి గురించి గతంలో మహిళలు ఎదుర్కొన్న, కట్టుబాట్లు శ్రామిక దోపిడీ, వివక్షత, బానిసత్వం, కాలాని గుణంలో వచ్చిన మార్పులు, విద్యారంగంలో, వైద్యరంగంలో పారిశ్రామిక రంగంలో, మహిళా గ్రూపుల ద్వారా, స్వశక్తి మహిళా గ్రూపు సంఘాల ద్వారా వారి ఎదుగుదల అభివృద్ధి, సైనిక రంగంలో, రాజకీయరంగంలో, వారి కృషి, సమాజాభివృద్ధిలో వారి పాత్ర ప్రగతి గురించి ప్రధాన ఉపాధ్యాయులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ మారం సునీత జలంధర్ రెడ్డి, ఉప సర్పంచ్ దాసరి కళ్యాణి, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ఉపాధ్యాయులకు, పాఠశాలలో బోధిస్తున్న ఉపాధ్యాయనీలు రాజోజి శ్రీదేవి, సింహరాజు పుష్పలత, సి అర్ పి రాజరాణి, మరియు మధ్యాహ్నం భోజనం వండేవారు బొంగాని నాగరాణి,దేవమ్మ, నీలమ్మ, మరియు గ్రామ పారిశుద్ధ కార్మికులకు, సర్పంచి ఉప సర్పంచ్ లు,సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మొగరం శ్రీధర్, పర్ష రాజశేఖర్, సుభాని తిరుపతి, ఆఫీస్ సబా ర్డినేట్ గరిగే గణేష్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న సర్పంచ్, ఉప సర్పంచ్




## విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో రాణించాలి

ఎంపీడీవో సుమంత్

బుగ్గారం ప్రభాతవార్త :



బుగ్గారం విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ దిశగా రాణించాలని ఎంపీడీవో సుమంత్ పేర్కొన్నారు. శనివారం బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు నియోజకవర్గ స్థాయి టాలెంట్ టెస్టును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి పరీక్షలలో మంచి చేతి రాతతో పరీక్షలు రాసి విజయం సాధించాలని ఆకాంక్షించారు. కాగా ఈ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచిన సిరికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కుమ్మరి దీక్షిత కు రూ.2 వేలు నగదు జ్ఞాపిక అందజేశారు. ద్వితీయ స్థానంలో నిలిచిన వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లి కేజీబీవీ కి చెందిన మేఘనకు ఒక వెయ్యి రూపాయల నగదు జ్ఞాపకను అందజేశారు. మూడవ స్థానంలో కుమ్మరిపల్లి కేజీబీవీకి చెందిన మేఘన, గొల్లపల్లి మండలం మల్లన్న పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సంజన లకు రూ 500 నగదు జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, సి ఆర్ పి పురుషోత్తం, సతీష్ ,రాజేష్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చదువుతోపాటు నైపుణ్యాలు అవసరం

### -జిల్లా విద్యాధికారి కె.రాము

ధర్మపురి,ప్రభాతవార్త.




విద్యార్థులకు చదువుతోపాటు నైపుణ్యాలు పెంపొందించుకోవడం అవసరమని జగిత్యాల డీఈవో కె.రాము అన్నారు. ధర్మపురి పట్టణంలోని ఆంగ్లవేదిక్ కాన్వెంట్ హైస్కూల్ ఆధ్వర్యంలో న్యూ టీటీడీ కళ్యాణ మండపంలో శనివారం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీఈవో మాట్లాడుతూ సాంస్కృతిక,సహ పాఠ్య కార్యక్రమాలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల విద్యాధికారిని సీతాలక్ష్మి, పాఠశాల కరస్పాండెంట్ దినేష్, ప్రిన్సిపాల్ శంకర్, డైరెక్టర్ శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

## సమన్వయంగా పనిచేయాలి



కాల్వశ్రీరాంపూర్ ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం స్థానిక ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో మండల సర్పంచ్ ఉప సర్పంచ్ లతో పోలీసులు రాజకీయ నాయకులు సమన్వయంగా పనిచే చేయాలని అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 24 గ్రామ పంచాయతీల సర్పంచులు ఉపసర్పంచ్ లు పోలీసులకు సహకరిం చాలని ముఖ్యంగా సీసీ కెమెరాలు వాటి ప్రాధాన్యత మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే నష్టాల గురించి ఆన్లైన్ బెట్టింగులు కలిగే ఆర్థిక నష్టాల గురించి అక్రమంగా ఇసుక తరలించడం వలన చట్టపరమైన శిక్షల గురించి వివరించారు వివిధ సమస్యల పరిష్కారానికి పోలీసులకు సహకరించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో వీరితోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కటారి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన చెవులమద్ది (ఎస్సై) రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కటారి చంద్రశేఖర రావు శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా రాజయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే మృతుడి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో నక్క విజయ్, చెవులమద్ది హన్మండ్లు, కిష్టంపేట రమేష్ రెడ్డి, నల్ల నరసింహ రెడ్డి, చిర్ర దిలీప్, చెవులమద్ది మల్లేశ్, చెవులమద్ది సంతోష్, చెవులమద్ది విక్రమ్, చెవులమద్ది గంగాధర్, పల్లె నల్లగొండం, చెవులమద్ది గంగమల్లు, చెవులమద్ది పోచయ్య, చుక్కయ్య, రాజలింగు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ రజిత

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



ప్రజా పాలన ప్రణాళిక కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ రజిత గారి ఆధ్వర్యంలో హనుమాజీపేట వైద్య శిబిరంలో ఆరుగురు వివిధ రకాల వైద్య నిపుణులు పాల్గొని మొత్తం 301 మంది రోగులను పరీక్షించి ఉచిత మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డాక్టర్ మాధవి ఆర్థోపెడిక్ డాక్టర్ సాయి కళ్యాణ్ పీడియాట్రిషన్ డాక్టర్ తేజస్విని జనరల్ మెడిసిన్ డాక్టర్ ఆకాష్ డెంటల్ డాక్టర్ మోనిక ఆప్త మాల జస్ట్ డాక్టర్ తేజస్విని ఈ ఆరుగురు డాక్టర్లు వైద్య శిబిరంలో పాల్గొని రోగులకు వైద్య సేవలు అందించారు ఈ సేవలను చుట్టుపక్కల ఉన్న మూడు గ్రామాల ప్రజలు లింగంపల్లి హనుమాజీపేట బొల్లారం గ్రామాల ప్రజలు మెడికల్ చెక్ అప్ చేయించుకుని వారికి ఉన్న పరిస్థితులను వాళ్ళు డాక్టర్లకు తెలియజేసి వాళ్లకు సంబంధించిన మందులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమాన్ని మండల వైద్యాధికారిని డాక్టర్ దివ్యశ్రీ పర్యవేక్షించారు ఆసుపత్రి సిబ్బంది అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ప్రజలకు దగ్గరగా వైద్య సేవలు అందించడం కోసం ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అధికారులు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ జంకె మధు మరియు ఉప సర్పంచ్ ఆవు నూరి శంకరవ్వ మరియు హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



పరామర్శిస్తున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

మండల కేంద్రంలో అనారోగ్యం మరియు ఇతర కారణాలతో మృతి చెందిన వారి కుటుంబాలను శనివారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు.మండల కేంద్రానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు చెవులమద్ది (ఎస్సై) రాజయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా, అలాగే ఎలగందుల మల్లేష్ గుండెపోటుతో మృతి చెందారు. ఈ సందర్భంగా వారి నివాసాలకు వెళ్లిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కుటుంబ సభ్యులను ఓదార్చి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోస్కుల జలంధర్, మాజీ ఎంపీపీ నక్క శంకరయ్య, వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, సర్పంచులు నవ్వ అంజన్న, సల్లూరు శోభన్ గౌడ్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కనుకుట్ల లింగారెడ్డి, నాయకులు కచ్చు కొమురయ్య, సామల వీరస్వామి, కలకోట సత్యం, జనప వెంకటేష్, కోమల జలంధర్, దావుల రాకేష్, తాండ్ర కిరణ్, ఏనుగందుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సేవలు అభినందనీయం

### జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల,పట్టణాన్ని పరిశుభ్రంగా,అందంగా తీర్చిదిద్దడంలో మున్సిపల్ కార్మికుల పాత్ర అత్యంత కీలకమని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్!!సమీండ్ల వాణి శ్రీనివాస్!!కొనియాడారు. శనివారం జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కార్మికులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు.సమీండ్ల వాణి ఇటీవల చైర్ పర్సన్గా బాధ్యతలు స్వీకరించి!!ననేపథ్యంలో, కార్మికులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ఎండ,వాన అనక నిరంతరం పట్టణ ప్రజల ఆరోగ్యం కోసం, పరిశుభ్రత కోసం శ్రమిస్తున్న కార్మికుల కృషి వెలకట్టలేనిదని అన్నారు.పట్టణ పరిశుభ్రత కోసం నిరంతరం కృషి చేస్తున్న కార్మికులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు.కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఆమె అడిగి తెలుసుకున్నారు.వాటి పరిష్కారానికి మున్సిపాలిటీ తరఫున తక్షణ చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.పట్టణాన్ని మరింత అందంగా మార్చేందుకు కార్మికులు ఇదే పట్టుదలతో పని చేయాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

## జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

కొడిమ్యాల, ప్రభాతవార్త:



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న కలెక్టర్



విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న విద్యా వాతావరణం, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు వంటి అంశాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు అందిస్తున్న ఆహారం కామన్ మెనూ ప్రకారం తయారు చేస్తున్నారా అనే విషయాన్ని పరిశీలించారు. వంటగది పరిశుభ్రత, ఆహార నాణ్యత, నిల్వ విధానాలను సమీక్షించారు. స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన బియ్యం, పప్పులు, కూరగాయలు మరియు ఇతర సరుకులను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం పదో తరగతి ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదో తరగతి విద్యార్థుల మెరుగైన ఫలితాల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించడం, రివిజన్ ప్లాన్ అమలు చేయడం, మోడల్ పరీక్షలు నిర్వహించడం వంటి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని తెలిపారు. మెస్ కమిటీ కార్యకలాపాలపై వివరాలు తెలుసుకొని, కమిటీ సమావేశాలను నియమితంగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థులతో నేరుగా ముచ్చటించి పాఠశాలలో కల్పిస్తున్న వసతులు, ఆహారం, వసతి సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠ్యాంశాలపై కొన్ని ప్రశ్నలు అడిగి వారి చదువు స్థాయిని తెలుసుకొని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కలెక్టర్ సూచిస్తూ, చదువును ఇష్టంతో అభ్యసించి ఉన్నత లక్ష్యాలు సాధించాలని అన్నారు. భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకొని తమ తల్లిదండ్రులు, పాఠశాల, జిల్లా, రాష్ట్రానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారికి అందుతున్న ఆహారం గురించి నేరుగా అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము, డిపివో మదన్ మోహన్, ఎంపిడివో స్వరూప రాణి, ఎంఈఓ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రామగుండంలో ప్రజాపాలన పేరిట లాఠీ రాజ్యం!

- ⊙న్యాయవాదులకే రక్షణ కరువు
- ⊙సిఐ ఇంద్రసేనారెడ్డిపై చర్య తీసుకోవాలి
- ⊙గోదావరిఖని బార్ అసోసియేషన్ దీక్షకు బిఆర్ఎస్ సంఘీభావం

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం నియోజకవర్గంలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, రక్షక భట నిలయాలు అరాచక కేంద్రాలుగా మారుతున్నాయని బిఆర్ఎస్



రాష్ట్ర నాయకులు వ్యాల హరీష్ రెడ్డి నిప్పులు చెరిగారు. బాధితుల పక్షాన నిలిచే వారిపైనే లాఠీలు ఝుళిపించడం దుర్మార్గమని మండిపడ్డారు. గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు శనివారం ఆయన తన మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే కనుసన్నల్లో రామగుండంలో వింత పోకడలు సాగుతున్నాయని విమర్శించారు. నిరుపేదల ఇళ్లను కూల్చివేస్తూ, ప్రశ్నించే గొంతులను పోలీసు బలగాలతో అణచివేస్తున్నారని ధ్వజమెత్తారు. "న్యాయవ్యవస్థలో భాగమైన న్యాయవాదులకే కనీస గౌరవం ఇవ్వని పోలీసులు, సామాన్య ప్రజలకు ఏ విధంగా రక్షణ కల్పిస్తారు? వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి చట్టాన్ని చుట్టంలా మార్చుకొని పోలీసు రాజ్యాన్ని నడిపిస్తున్నారు." అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల రోజుల క్రితం న్యాయవాది మార్యాపురం తిలక్ పట్ల సిఐ ఇంద్రసేనారెడ్డి అత్యుత్సాహం ప్రదర్శించి, అమర్యాదగా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండించారు. బాధ్యతారహితంగా వ్యవహరించిన సదరు సిఐపై, అతనికి సహకరించిన కానిస్టేబుల్‌పై ఉన్నతాధికారులు తక్షణమే వేటు వేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల ఆత్మగౌరవం దెబ్బతింటే ఊరుకోబోమని, బాధితులకు న్యాయం జరిగే వరకు బిఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధికార ప్రతినిధి జాహిద్ పాషా, బొబ్బిలి సతీష్, బక్కీ కిషన్, పోలాడి శ్రీనివాస్ రావు, పర్ష స్వాతి, బూరుగు వంశీ కృష్ణ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోలీసుల తీరుపై నిరసన వ్యక్తం చేశారు.

# రాష్ట్రస్థాయి విలువిద్య పోటీలకు ఎంపికైన కునారం విద్యార్థి శ్రీహన్స్



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** కరీంనగర్‌లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి విలువిద్య (ఆర్చరీ) పోటీలలో కునారం గ్రామానికి చెందిన కోడారి శ్రీహన్స్ అద్భుత ప్రతిభ కనబరిచారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో జరిగిన ఈ పోటీల్లో, అండర్10 విభాగంలో శ్రీహన్స్ రాష్ట్ర స్థాయికి అర్హత సాధించారు. పెగడపల్లిలోని సన్‌షైన్ లెర్నింగ్ స్కూల్‌లో ఐదవ తరగతి చదువుతున్న శ్రీహన్స్, మార్చి 8న హైదరాబాద్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. శ్రీహన్స్ తండ్రి కే. సంపత్, మంథని ఎక్సైజ్ శాఖలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. తండ్రి స్వయంగా జాతీయ స్థాయి విలువిద్య క్రీడాకారుడు కావడం విశేషం. కుమారుడు కూడా అదే బాటలో పయనిస్తూ తండ్రికి తగ్గ తనయుడిగా నిలవడం పట్ల క్రీడా వర్గాలు అభినందించాయి. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్, నిర్వాహకులు మహేందర్, సంతోష్ పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన శ్రీహన్స్‌కు పాఠశాల యాజమాన్యం, గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆర్జీ 2. జీఎంకు వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ ఆదేశాల మేరకు శనివారం ఆర్జీ2 జీఎం వెంకటయ్యను నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. వీర్లపల్లి, లక్ష్మీపురం గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలను జీఎం దృష్టికి తీసుకెళ్తూ వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా వీర్లపల్లికి సరఫరా అయ్యే ఖిరావాటర్‌ఖి పైపులైన్లు పాడై నీరు వృథా అవుతోందని, వెంటనే వాటిని పునరుద్ధరించి నల్లాలు ఏర్పాటు చేయాలని కోరారు. తద్వారా గ్రామ ప్రజలందరికీ తాగునీరు సక్రమంగా అందేలా చూడాలని విన్నవించారు. అదేవిధంగా సింగరేణి కార్యకలాపాల వల్ల వస్తున్న బొగ్గు దుమ్మును వెంటనే అరికట్టాలని, స్థానిక ప్రాంత వాసులకే ఉపాధి అవకాశాల్లో ప్రాధాన్యత కల్పించాలని ఈ సందర్భంగా నాయకులు కోరారు. దీనిపై స్పందించిన జీఎం సమస్యల పరిష్కారానికి సానుకూలంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొక్కిరాల శ్రీనివాసరావు, 21వ డివిజన్ కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్, అర్జున్ రావు, దెబ్బడ మల్లేష్, రమేష్ రెడ్డి, ఎండి. గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల బీఆర్ఎస్ పాలన అవినీతిమయం

- ▶ అభివృద్ధి,సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- ▶ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు

జూలపల్లి, ప్రభాతవార్త:



బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో అంత అవినీతి అక్రమాలే జరిగాయని, కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుతీరిన అనంతరం ప్రజా సంక్షేమ అభివృద్ధి పనులే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు అన్నారు. పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం చీమలపేట లో 20 లక్షలు, తేలుకుంటలో 55 లక్షలతో సీసీ రోడ్లు, గ్రామ పంచాయతీ భవనము, మహిళా భవనం, హెల్త్ సెంటర్ ,లకు శంకుస్థాపన చేశారు. అనంతరం నూతన ఇందిరమ్మ ఇళ్ల ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి చెందిన నియోజకవర్గ లీడర్లు ఇసుక పేరిట, మట్టి పేరిట, వడ్ల కటింగ్‌ల పేరిట అందినంత దోచుకున్నారని విమర్శించారు. ఆస్తులను పెంపొందించుకోవడానికి ప్రతి పనిని అవినీతికి నిలయంగా మార్చుకున్నారని అన్నారు. గత ప్రభుత్వాలు చేయనటువంటి అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. రూ. 40 కోట్లతో సుల్తానాబాద్ నుండి ఎలిగేడు, చీమల పేట, తేలుకుంట గ్రామాల మీదుగా పెద్దాపూర్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రైతులకు రుణమాఫీ, జీరో కరెంటు బిల్లులు, సన్న బియ్యం పంపిణీ, సన్నవడ్లకు బోనస్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లోనూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు. తాను రోజుకు 18 గంటలకు ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీమలపేట సర్పంచ్ లంక స్వామి, తేలుకుంట సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్, ఉప సర్పంచులు తొంటిమధుకర్, దావు సంపత్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్ము పోషాలు, పుల్లూరి వేణుగోపాల రావు, బొజ్జ శ్రీనివాస్, తొంటి బుచ్చయ్య, గొట్టం హనుమంత రెడ్డి, మెండె పోశాలు, బొట్ల వెంకటేష్, కందుకూరి అంజయ్య, సిరికొండ కొమురయ్య, సొల్లు శ్యామ్, మంద లక్ష్మణ్, నాంపల్లి స్వామి, గొట్టిముక్కల రవీందర్ రెడ్డి, ఎంపీడీ శేషయ్య సూరి, జూలపల్లి ఎస్సై సిహెచ్. సనత్ కుమార్, పంచాయతి రాజ్ శాఖ ఏఈ రాజశేఖర్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్ లు, పోలీస్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవంగా వెంకటేశ్వర స్వామి దక్షిణ,ఉత్తర దిగ్యాత్రలు

**ధర్మపురి, ప్రభాతవార్త:** ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దక్షిణ, ఉత్తర దిగ్యాత్రాలను శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయంత్రం వేళలో దేవస్థానం ఆవరణలో ఏర్పాటు చేసిన పల్లకిపై స్వామివారి ఉత్సవ మూర్తులను ఆసీనులను చేశారు. అనంతరం వేద పండితులు, అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, పూజల అనంతరం దక్షిణ దిగ్యాత్రలో భాగంగా స్వామివారు దేవస్థానం నుండి మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా పోలీస్ స్టేషన్ వరకు వెళ్లారు. సీ ఐ రాం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ లోకి స్వామివారిని ఘనంగా స్వాగతం పలికారు. తదుపరి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన వేదికపై స్వామివారిని ఆసీనులను చేసి పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్తర దిగ్యాత్రలో భాగంగా స్వామివారు పోలీస్ స్టేషన్ నుండి ఉత్తరం వైపున వాగు సమీపాన గల ఉసిరిక చెట్టు వద్దకు ఊరేగింపుగా వెళ్లారు. ఉసిరిక చెట్టు కింద ఏర్పాటుచేసిన వేదికపై ఆ సీనులను చేయగా, అర్చకులు మరోసారి పూజలు నిర్వహించారు. వందలాదిమంది భక్తులు పూజల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. పూజల అనంతరం తిరిగి ఊరేగింపుగా దేవాలయానికి వెళ్లగా, మార్గ మధ్యన మహిళా భక్తులు మంగళహారతులతో స్వామివారికి స్వాగతం పలికారు. సాయంత్రం నుండి రాత్రి వరకు నిర్వహించిన ఇట్టి కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, పాలక మండలి చైర్మన్ జక్కు రవీందర్, పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# లంబాడిపల్లి లో మహిళా దినోత్సవ వేడుకలు

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ముందస్తుగా చిగురుమామిడి మండలం లంబాడి పల్లె గ్రామపంచాయతీ కార్యాలయంలో



గ్రామ సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి అధ్యక్షతన మహిళా వార్డు మెంబర్లకు, పంచాయతీ కార్యదర్శి పద్మావతి, ఏఎన్ఎం మహిళలకు, అంగన్వాడి సూపర్వైజర్ మహిళా టీచర్లకు, డీలర్ మహిళకు, మహిళా సంఘం సిఏలకు తదితర మహిళా మణులకు శనివారం రోజున ఘనంగా శాలువాలతో సత్కరించి కేకు కట్ చేయడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నక్క ఓదెలు, వార్డు మెంబర్లు నల్లల మధుసూదన్ రెడ్డి, నాగేల్లి కళావతి, చందబోయిన శ్రీలత, మంద లక్ష్మణ్ గ్రామపంచాయతీ కార్యదర్శి పద్మావతి, కారోబార్ చందబోయిన పరశురాములు తదితరులు పాల్గొన్నారు

# తహసీల్దార్ ఆఫీస్ లో శ్రమ దానం....

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో బాగంగా శనివారం తిమ్మాపూర్



తహసీల్దార్ కార్యాలయం ఆవరణతో పాటుగా పరిసరాల ను శుభ్రం చేసి శ్రమ దానం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి పాటుగా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# విశ్వ భారతి హై స్కూల్ లో, మహిళా దినోత్సవ వేడుకలు..

## మహిళలను ఘనంగా సన్మానించిన సర్పంచ్..

**కమలాపూర్: ప్రభాతవార్త**

.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కమలాపూర్ మండల కేంద్రంలోని విశ్వ భారతి హై స్కూల్ నందు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్ రాణి, వ్యవసాయ కమిటీ చైర్మన్ తౌటమ్ ఝాన్సీ రవీందర్, పాఠశాల పోషకులైన విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని మహిళలను ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా మహిళలకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి, మహిళా ఉపాధ్యాయులకు, విద్యార్థినిలకు, మహిళా తల్లిదండ్రులకు సన్మానం చేసి, మహిళల సమస్యలు, హక్కులు, ఆరోగ్యం, విద్య, ఉద్యోగ అవకాశాలపై విద్యార్థినిలకు, మహిళలకు అవగాహన కల్పించారు. మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినిలు, మహిళలు మహిళా దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మధుబాబు శశికళ, కరస్పాండెంట్ రాజకుమార్ లావణ్య, ఉపాధ్యాయ ఉపాధ్యాయులు హరికృష్ణ, ప్రవీణ్, రాజ్ కుమార్, రూప, మల్లిక, కవిత, మమత, రవళి, సరిత తదితరులు పాల్గొన్నారు.






# మున్సిపల్ లో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, వైస్ చైర్ పర్సన్ గూడూరు అంజలి, మున్సిపల్ మహిళ కార్మికులను, మెప్మా మహిళా సిబ్బందిని ఘనంగా సన్మానించారు. అనంతరం చైర్ పర్సన్ సుహాసిని, వైస్ చైర్ పర్సన్ అంజలీలను వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ అహ్మద్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

**-- వేడుకలకు సమాచారం ఇవ్వకపోవడం పై ఆగ్రహం...**

శనివారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు జరగగా కేవలం చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ లు మాత్రమే పాల్గొనడం పట్ల పలువురు మహిళ కౌన్సిలర్లు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. మన్సిపల్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కేవలం ఇద్దరు మాత్రమే పాల్గొనడం మిగతా వారికి సమాచారం లేకపోవడాన్ని, తమను పిలవకపోవడాన్ని మిగతా మహిళా కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ పాలకవర్గంలో మొత్తం 17 మంది మహిళ కౌన్సిలర్లు ఉండగా కేవలం ఇద్దరు మాత్రమే పాల్గొనడం వారిచేతనే కార్యక్రమం జరిపించడం తమను అవమానించినట్లేనని కౌన్సిలర్లు అభిప్రాయపడుతున్నారు. బిఆర్ఎస్, బిజెపి కౌన్సిలర్ కే కాకుండా, కాంగ్రెస్ మహిళా కౌన్సిలర్ల సైతం సమాచారం లేదని, మున్సిపల్ అధికారులు సైతం ఈ వ్యవహారంలో ప్రేక్షక పాత్ర వహించడం ఏమిటని అంటున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కార్యక్రమాలు చేపడితే తప్పనిసరిగా అందరికీ సమాచారం ఇవ్వాలని వారు అంటున్నారు.




# చిత్రాంగివే" పాట వీడియో ఆవిష్కరణ..

**కమలాపూర్: ప్రభాత వార్త.**

ఆడపిల్లల ఔన్నత్యాన్ని తండ్రి బిడ్డల ప్రేమను వివరించే చక్కని పాట చిత్రాంగివే అని కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్ అన్నారు. కమలాపూర్ మండలం పంగిడిపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ కళాకారుడు అఖిల్ సర్దన



రచించి, పాడిన పాటను అఖిల్ సర్దన యుట్యూబ్ ఛానల్ ద్వారా రూపొందించిన వీడియో సాంగ్ ను కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టిలో మాణిక్యాల లాంటి గ్రామీణ ప్రాంత కళాకారులతో తండ్రి కూతురు ప్రేమను వివరించే చక్కని పాటను రచించి పాడి వీడియో ఆల్బమ్ రూపొందించడం అభినందనీయం అన్నాడు. చిత్రాంగివే పాటను అన్ని వర్గాల ప్రజలు ఆదరించి అఖిల్ సర్దనను ప్రోత్సహించాలని ఆయన కోరారు. ఈ పాటలో తండ్రి కూతురు బంధం, ఆడపిల్లల ఔన్నత్యం, సమాజంలో ఆడపిల్లల పాత్ర, తండ్రి ఆడపిల్లలపై ఉన్న ప్రేమ, ఆడపిల్లల తండ్రి పట్ల ఉన్న భక్తి, విధేయత వంటి అంశాలను అఖిల్ సర్దన తన పాటలో చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో పిల్లి సతీష్ చేనుమల్ల రంజిత్, బైరి రాజేష్, భామడ్లపల్లి నిఖిల్, రాజుకుమార్, పబ్బు అశోక్, మంద చరణ్, పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు...

**వీణ వంక,ప్రభాత వార్త;**

వీణ వంక మండలం లోని ఘనముక్కుల ఆదర్శ పాఠశాలలో శనివారం పదవ విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి నీ ఎస్ శోభారాణి హాజరై విద్యార్థులనుదేశించి మాట్లాడుతూ విద్యార్థులు చదువు తో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మోయిజ్ బే గు ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలలో పొందిన జ్ఞానముతో వివిధ రంగాలలో రాణించాలని ,రేపు జరుగబోయే 10 వ తరగతి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలనీ తెలిపారు. అనంతరం అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యాధికారి నీ నీ శాలువాతో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయ బృందం శాలువాతో సన్మానించారు. విద్యార్థులు తమ పాఠశాల ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు .విద్యార్థుల ఆట పాటలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి.




# పట్టణంలో పరిశుభ్రత కు సహకరించాలి

## జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శనివారం వార్డు నెం.29 తులసి నగర్ ప్రాంతంలో నాలా శుభ్రపరిచే పనులను మున్సిపల్ చైర్ పర్సన్



సమీండ్ల వాణి శ్రీనివాస్ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ పట్టణంలో పరిశుభ్రతను మెరుగుపరచడం మరియు డ్రైనేజీ వ్యవస్థను సక్రమంగా నిర్వహించడం మున్సిపాలిటీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. వర్షాకాలంలో నీరు నిల్వ కాకుండా ఉండేందుకు నాలాలు, డ్రైనేజీలు పూర్తిగా శుభ్రపరచాలని అధికారులకు సూచించారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో కూడా ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహిస్తూ చెత్త తొలగింపు, నాలాల శుభ్రపరిచే పనులు నిరంతరం చేపట్టాలని సానిటేషన్ సిబ్బందికి ఆదేశించారు. ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి మున్సిపాలిటీ కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ తోపరపు లావణ్య రజనీకాంత్, సానిటరీ ఇన్స్పెక్టర్ రాము, మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# వాటర్ కూలర్ చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల పట్టణ టవర్ వద్ద నిత్య జనగణమన మిత్రబృందం, ఉత్తురీ గంగాధర్ ఆధ్వర్యంలో వుటూరి గంగారాం సరోజనల జ్ఞాపకార్థం జగిత్యాల టవర్ సెంటర్ లో ఏర్పాటు చేసిన వాటర్ కూలర్ చలివేంద్రాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .అంతకుముందు నిత్య జనగణమన కార్యక్రమంలో పాల్గొని జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగినందయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, నాయకులు తోట మల్లికార్జున్, డిష్ జగన్, కొలగాని సత్యం, ఏనుగుల రాజు, కౌన్సిలర్ బొలుసాని శ్రీనివాస్, కౌన్సిలర్ జ్ఞానేశ్వర్, బోడ్ల జగదీష్, రేపల్లె హరి కృష్ణ ,సత్తయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం ఉపాధి హామీ అడిషనల్ పిడి ప్రవీణ్ కుమార్,జూలపల్లి ఎంపీడీవో పద్మజ ఆధ్వర్యంలో జూలపల్లి గ్రామ సర్పంచ్ పాతకుల అనూష అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పద్మజ గ్రామ సర్పంచ్ పాతకుల అనూష ను అలాగే జూలపల్లి గ్రామ మహిళా వార్డు సభ్యులందరిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శేషయ్య సూరి, ఏపీఓ సదానందం, పంచాయతీ కార్యదర్శి లచ్చయ్య, జూలపల్లి గ్రామ వార్డు సభ్యులు మల్లెత్తుల నరసయ్య, ఎదుల్ల కనకయ్య, మెరుగు రమేష్, ఎండి. అంకుష్, మేర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పీజీ కళాశాల లో ప్రజాపాలన

గోదావరిఖని, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా స్థానిక పీజీ కళాశాలలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 6 నుంచి 15 వరకు జరుగుతున్న పది రోజుల కార్యక్రమాల్లో భాగంగా కళాశాల ప్రాంగణాన్ని శుభ్రపరిచే కార్యక్రమాన్ని కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఇనుగాల మనోహర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలను తొలగించి శుభ్రపరిచారు. అనంతరం పచ్చదనాన్ని పెంపొందించే ఉద్దేశంతో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ వై. ప్రసాద్, అధ్యాపకులు డాక్టర్ రవి, డాక్టర్ సుధా, శ్యామ్ కుమార్, జ్యోతి, రవీందర్, డాక్టర్ అంబికా, డాక్టర్ రఘుపతి, అనిల్ కుమార్ పాల్గొన్నారు. అలాగే ఎంబీఏ, ఎం.కామ్, ఎంసీఏ విద్యార్థులు కూడా పాల్గొని పరిశుభ్రత కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

## ఈసీజీ కోసం డిప్యూటీ డి ఎంహెచ్ఓకు వినతి

ఓదెల ,ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చిన డిప్యూటీ డిఎం హెచ్ఓ డాక్టర్ శ్రీరాంకు ఓదెల ప్రభుత్వ ఆసుపత్రిలో ఈసీజీ మిషన్ ఏర్పాటు చేయాలని ఓదెల సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ వినతి పత్రం అందజేసి వారితో ఓదెల మండల కేంద్రం తోపాటు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు అనుకోకుండా అకస్మాత్తుగా ఛాతీలో నొప్పి వచ్చి సరైన ప్రాథమిక నిర్ధారణ లేక గుండె పోటు తో చాలామంది మరణించడం జరుగుతుందని కావున ప్రాథమిక నిర్ధారణ కోసం ఓదెల పి హెచ్ సి సెంటర్ లో ఈసీజీ మిషన్ ఏర్పాటుకు కృషి చేయాలని వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో పీహెచ్ సి డాక్టర్ షాహబజ్ ఖాను తదితరులు ఉన్నారు.

## ఇక్కడ నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జిల్లా కేంద్రమైన జగిత్యాల పట్టణంలో ఆదివారం ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ గంగారం తెలిపారు. జగిత్యాల పట్టణంలోని గణేష్ నగర్ ప్రాంతంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు దృష్ట్యా జగిత్యాల్ పట్టణం పరధిలో గణేష్ నగర్, కరీంనగర్ రోడ్, భాగ్య నగర్, వెంకటాద్రి నగర్, ఆర్, ఎన్, టి నగర్, గోవింద్ పల్లి, ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ గంగారం తెలిపారు. కలుగుతున్న అసౌకర్యానికి వినియోగదారులు సహకరించాలని గంగారం వెల్లడించారు.

## క్రీడాలకు విద్య కై భూమిని కేటాయించాలి

### సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాను విద్యా కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో చల్గల్ వద్ద ఉన్న వాలంతరి ప్రదర్శన క్షేత్రంలోని భూములను ప్రజా ప్రయోజనార్థం కేటాయించాలని కోరుతూ తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కి మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి శనివారం లేఖ రాశారు జగిత్యాల మండలం రూరల్ చల్గల్ గ్రామంలో సుమారు 120 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ ప్రభుత్వ భూమిని, జిల్లాలోని కీలక విద్యా క్రీడా ప్రాజెక్టులకు కేటాయించాలని ఈ లేఖలో ప్రతిపాదించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పేద విద్యార్థులకు నాణ్యమైన, అంతర్జాతీయ స్థాయి విద్యను అందించే ప్రతిష్టాత్మక పాఠశాల నిర్మాణం కోసం 25 ఎకరాల స్థలాన్ని, కేటాయించాలిని. నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ చొరవతో కేంద్ర ప్రభుత్వం జగిత్యాల జిల్లాకు మంజూరు చేయబడిన కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు, కోసం 5 ఎకరాల భూమిని కేటాయించి శాశ్వత నిర్మాణం చేపట్టాలని, గ్రామీణ యువతలోని ప్రతిభను ప్రోత్సహించేందుకు అధునాతన వసతులతో కూడిన స్పోర్ట్స్ స్టేడియం కోసం 10 ఎకరాలను కేటాయించాలని వాలంతరి భూముల కేటాయింపు ద్వారా జగిత్యాల జిల్లా ఒక గొప్ప ఖఎడ్యుకేషన్ హబ్ఖగా మారుతుందని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

చందుర్తి ప్రభాతవార్త



చందుర్తి మండలం ఎన్గల్, జోగాపూర్ మూడపల్లి గ్రామాలలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని యువజన కాంగ్రెస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ అధ్యక్షులు న్యాత నవీన్ (లడ్డు) శనివారం పంపిణీ చేశారు, ఈ సందర్భంగా న్యాత నవీన్ మాట్లాడుతూ విద్యార్థులు రాబోయే పదవ తరగతి పరీక్షలకు ధైర్యంగా ఆత్మవిశ్వాసంతో సిద్ధం కావాలని సూచించారు. కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తేవలన్నారు , గ్రామాలలో పాఠశాల సంబంధించిన సమస్యలను అవసరాలను ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుటకు కృషి చేస్తామన్నారు, భవిష్యత్తులో కూడా విద్యార్థుల అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుల ప్రణయ్, పసుల అనూక్, ఉదయ్, అశోక్, నరేష్, గంట మల్లేశం, సాయి, రాజు, సంటి దాస్, బాణాల రవీందర్ రెడ్డి, వట్టి మల్ల రవి, పెంట శ్రీకాంత్ , మోహన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

చందుర్తి ప్రభాతవార్త:

గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మల్యాల నర్సయ్య అన్నారు, చందర్తి ఎంపిడివో రాధకు శనివారం వినతి పత్రం అందచేశారు, పాత పద్ధతిలోనే తమ జీతాలు ఇవ్వాలన్నారు, ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ తమ జీతాలు గ్రామ పంచాయతీ ద్వారా చెల్లిస్తే అవకతవకలు జరిగే అవకాశం ఉందని అన్నారు. నేరుగా కార్మికుల ఖాతాలోకి జీతాలు వేయాలని తెలిపారు. అదేవిధంగా ఈ నెల12,14 తేదీల్లో ఎమ్మెల్యేలకు వినతిపత్రం అందజేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో కార్మికులు శంకర్, సంజీవ్, బాబు, వినోద్ పాల్గొన్నారు.

## అసభ్యంగా ప్రవర్తించిన కేసులో రెండేళ్ల జైలు శిక్ష

చిగురుమామిడి, ప్రభాత వార్త :

మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కేసులో రాకేష్ అనే యువకుడికి కోర్టు రెండేళ్ల జైలు శిక్ష విధించిన కేసుకు సంబందించిన వివరాలు చిగురుమామిడి ఎస్సై దూలం పృథ్వీధర్ గౌడ్ తెలిపిన ప్రకారం 2021 వ సంవత్సరంలో చిగురుమామిడి మండలం రామంచ గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలిక పట్ల అదే గ్రామానికి చెందిన యువకుడు గ్రామ శివారులో అసభ్యంగా ప్రవర్తించిన కేసులో సదరు మైనర్ బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం అప్పుడు ఉన్న ఎస్సై దాస సుధాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. దర్యాప్తు అనంతరం నిజానిజాలు తెలుసుకొని పోక్సో కేసు నమోదు చేయడం జరిగింది. కోర్టులో ట్రయల్ జరిగిన తర్వాత కరీంనగర్ జిల్లా సెషన్స్ జడ్జి డి వెంకటేష్ సాక్షి , సాక్షాదారాలను పరిశీలించి కేసులో ఉన్న నిందితుడు రాకేష్ కు రెండు సంవత్సరాలు కఠిన కారాగార జైలు శిక్షతో బాటుగా వెయ్యి రూపాయలు జరిమానా కూడా విధించడం జరిగింది. ఎస్సై పృథ్వీధర్ గౌడ్ కానిస్టేబుల్ టీ గణేష్, జి అరవింద్ లను అభినందించడం జరిగింది.

## 10న విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల మహాధర్నా

### ఉమ్మడి కరీంనగర్ జిల్లా టీవీఏఈ జేఏసీ చైర్మన్ తుళ్ల నాగరాజు



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టివిఎఇజెఎసి) ఆధ్వర్యంలో మార్చి 10న హైదరాబాద్ సెక్రటేరియట్ వద్ద ఉన్న టిజి ఎస్పిడిసిఎల్ కార్యాలయం ముందు భారీ నిరసన చేపట్టనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న సుమారు 23 వేల మంది ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్ ఈబీ సర్వీస్ రూల్స్ వర్తింపజేయాలని, విద్యా అర్హతల మేరకు కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ 'మహాధర్నా'కు పిలుపునిచ్చారు. అన్ మ్యాన్, స్పాట్ బిల్డర్, పీస్ రేటు కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా టీవీఏఈ జేఏసీ చైర్మన్ తుళ్ల నాగరాజు కోరారు. విద్యుత్ శాఖలో బ్రిటిష్ కాలం నాటి 1947 స్టాండింగ్ ఆర్డర్ రూల్స్ అమలు చేస్తూ కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నారని ఆయన విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ అన్యాయాన్ని ప్రస్తుత ప్రజా ప్రభుత్వం సరిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. 2019లో రిక్రూట్ అయిన జేఎలఎంలకు సర్వీస్ రూల్స్ వర్తింపజేసి ప్రమోషన్లు ఇచ్చారని, కానీ 20 ఏళ్లుగా పనిచేస్తున్న ఆర్టిజన్లకు మాత్రం గ్రాడ్యుటీ, లీవ్స్, తెలంగాణ ఇంక్రిమెంట్లు ఇవ్వకుండా వెట్టిచాకిరి చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎనఎంఆర్ కార్మికులను రెగ్యులర్ చేసిన దాఖలాలు ఉన్నాయని గుర్తు చేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో అదే రోజు సమ్మె నోటీసు అందజేస్తామని, కార్మికులందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## పత్రాలు లేని వాహనాలపై చర్యలు

### పెద్దపల్లి రూరల్ ఎస్సై మల్లేష్



**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** పెద్దపల్లి రూరల్ పరిధిలోని పెద్దకాల్వల వద్ద శనివారం నిర్వహించిన వాహన తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు లేని 12 ట్రాక్టర్లపై పోలీసులు జరిమానా విధించారు. ఎస్సై మల్లేష్ తన సిబ్బందితో కలిసి ఇసుక తరలిస్తున్న వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో వాహనాలకు సంబంధించిన సరైన కాగితాలు, డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్‌లు లేకపోవడంతో ఆ ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్సై మల్లేష్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా సరైన పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. 18 ఏళ్లు నిండి ఉండి, డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వారు మాత్రమే వాహనాలు నడపాలని స్పష్టం చేశారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. ఈ తనిఖీ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల సమక్షంలో మహిళా దినోత్సవ వేడుకలు

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

పెద్దపల్లి మండలం పెద్దబొంకూర్ గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఉపాధి హామీ కూలీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ముఖ్య అతిథిగా పాల్గొని, గత ఏడాది ఉపాధి హామీ పథకంలో అత్యధిక పనిదినాలు పూర్తి చేసిన కూలీలు శాంతమ్మ, సూరమ్మలను ప్రత్యేకంగా సన్మానించారు. మహిళా కూలీలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కలువల తిరుపతి పంచాయతీ తరపున కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలోని నర్సరీని అధికారులు పరిశీలించి మొక్కల పెంపకంపై సూచనలు ఇచ్చారు. ఈ వేడుకలో అసిస్టెంట్ ఏపీడీ సత్యనారాయణ, ఏపీఓ, టెక్నికల్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



## రీజియన్ మహాసభ ను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ, మార్చి 7 ప్రభాతవార్త



ఈ నెల16న తిప్పర్తి మండలం మామిడాల నిర్వహించ తల పెట్టిన ఎస్సి ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నల్గొండ రీజియన్ మహా సభను జయప్రదం చేయాలని రీజియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి వెంకటరత్నం, కార్యదర్శి కడియం రమేష్ లు కోరారు. శనివారం మిర్యాలగూడ యస్.సి ఉద్యోగుల భవన్ లో డిపో అధ్యక్షులు దైద బాల అధ్యక్షతన మిర్యాలగూడ డిపో కమిటీ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎస్సి ఎస్టీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భద్రత హక్కుల సాధన తో పాటు సభత్వ నమోదు చేపట్టనున్న సభ విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో , డిపో కార్యదర్శి భాగ్యరాజు ఉపాధ్యక్షులు మేళ్ళ వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి జాయ్ మెర్సి,విజయ, డెలిగేట్ కె.పి.సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండలం టెక్స్ టైల్ పార్క్ ఇందిరమ్మ కాలనీ గ్రామానికి చెందిన బొడ్డు సత్యనారాయణ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.వివరాల్లోకి వెళితే బొడ్డు సత్యనారాయణ సిరిసిల్లలో చేనేత కార్మికునిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.మృతుడు శుక్రవారం సిరిసిల్లలో పని ముగించుకొని రాత్రి ఇంటికి వెళ్తున్న సమయంలో పద్మనగర్ గ్రామ శివారులోని భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో మృతిని బండికి ఎదురుగా సిద్దిపేట నుంచి సిరిసిల్ల వైపు వస్తున్న అశోక్ లేలాండ్ బండిగిళీ.08.గిరీ.3312 ఢీ కొట్టింది.మృతునికి తలకు బలమైన గాయాలు కాగా అక్కడికక్కడే మరణించాడు.మృతుని భార్య బొడ్డు అన్నపూర్ణ పోలీస్ స్టేషన్ కు వెళ్లి దరఖాస్తు ఇవ్వగా ఎస్ఐ అశోక లేలాండ్ డ్రైవర్ కాల్వ రవి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

## పది విద్యార్థులకు ప్యాడ్స్,పెన్నులు పంపిణీ..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



గిఫ్ట్ ఎ స్మైల్ కార్యక్రమంలో భాగంగా కేటీఆర్ చేపట్టిన ప్యాడ్స్,పెన్నులను తంగళ్లపల్లి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బండి జగన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు బిఆర్ఎస్ నేతలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ కొడి అంతయ్య, బండి జగన్ లు మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి ఉన్నత లక్ష్యాలను సాధించాలని పేర్కొన్నారు.పదవ తరగతిలో మంచి మార్కులు సాధించి తంగళ్ళపల్లి కి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి, వార్డ్ మెంబర్ సద్ద రోజా,నాయకులు కందుకూరి రామగౌడ్,ఒగ్గు బాలలింగం,వెంగళ రమేష్,శివ, ఉమాశంకర్,విజయ్,వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందాలి

ఎం.ఈ.ఓ ఎన్. విజయ్ కుమార్

**ఆత్మకూరు: ప్రభాతవార్త, మార్చి 7**

విద్యార్థులు బాగా చదువుకొని దేశానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదగాలని ఆత్మకూరు మండల విద్యాశాఖ అధికారి ఎన్. విజయ్ కుమార్ అన్నారు. శనివారం పీఎం శ్రీ అక్కంపేట ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారపాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తుమహర్షి డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫేర్వెల్ డే వేడుకలు

సూర్యాపేట టౌన్, మార్చి 07, ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల మహర్షి డిగ్రీ కళాశాల ఫేర్వెల్ డే వేడుకలను శనివారం జిల్లా కేంద్రంలోని సూర్యాపేట ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పల్లె నగేష్, కరస్పాండెంట్ నారాయణ ప్రవీణ్ కుమార్,చైర్ పర్సన్ జిన్నె రమాదేవి మాట్లాడుతూ తాము ఎలాంటి లాభాపేక్ష లేకుండా నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించేందుకు 2023లో మహర్షి డిగ్రీ కళాశాలను తిరిగి ప్రారంభించామన్నారు. పట్టుదల, ఏకాగ్రతతో చదివితే సాధించలేనిదంటూ ఏమి లేదన్నారు.విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు.సెమిస్టర్ పరీక్షలలో 10కి 10 జీపీఏను సాధించే విద్యార్థులకు రూ.10 వేలు నగదు బహుమతిని అందజేస్తామన్నారు.యూనివర్సిటీ పరిధిలో తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నారని చెప్పారు.విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించే వరకు విశ్రమించవద్దని అన్నారు.తాము విద్యార్థులకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు.అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పండిట్ దిన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్

ముస్తాబాద్ ప్రభాత వార్త:



భాజపా పార్టీ రాష్ట్ర ఆదేశాల మేరకు బూత్ స్థాయి నుండి పార్టీని పటిష్ఠం చేయడమే లక్ష ్యంగా ప్రశిక్షణ అభియాన్ కార్యక్రమాన్ని శనివారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు సౌళ్లా క్రాంతి ఆధ్వర్యములో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లాఅధ్యక్షులు రెడ్డబోయిన గోపి,జిల్లా ఇన్చార్జి మోహన్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు,మల్లారపు సంతోష్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్ అంజాగౌడ్,ఆవునూర్ సర్పంచ్ రవి,మండల ప్రధాన కార్యదర్శి గోపి,శ్రీనివాస్ రావు,కోల కృష్ణ,మెన్గని మహేందర్,ఏళ్ళ గిరిధర్ రెడ్డి,చిగురు వెంకన్న,గూడ బాల్ రెడ్డి,పీట్ల వినయ్,అనిల్,మహేష్,దీటి సత్తయ్య,జెల్లెల్ల మల్లేశం, మీస స్వామి పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైపల్యాలను ప్రశ్నిస్తే ఆక్రమ కేసులా?

ముస్తాబాద్ ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టడం ఎంతవరకు సబబు అని బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్ రావు అన్నారు.ఈ సందర్భంగా సురేందర్ రావు మాట్లాడుతూ సిట్ విచారణ పేరుతో వేదించడాన్ని వ్యతిరేకిస్తే పోలీసు కేసులు చేయడం సరైనది కాదని, అన్నారు.




## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

ముస్తాబాద్ ప్రభాత వార్త:



ముస్తాబాద్ మండలము గూడెం గ్రామములో ముందస్తుగా మహిళా దినోత్సవ వేడుకలను అన్నపూర్ణ ఫౌండేషన్ నిర్వాహకులు కుర్ర సావిత్రి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా అన్నపూర్ణ ఫౌండేషన్ అధినేత సావిత్రి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఒకప్పుడు మహిళలు ఇంటికే పరిమితం అయిన ఇప్పుడు అన్ని రంగాల్లో విద్య,ఉద్యోగం,రాజకీయ రంగాల్లో ముందడుగు వేయాలని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజన్న సిరిసిల్ల జిల్లా మున్సిపల్ ఛైర్మన్ జిందం కళను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమములో సర్పంచ్ తాటిపెల్లి శంకర్, ఉపసర్పంచ్ భవిత నవీన్ గ్రామ మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తాపడి వ్యక్తి మృతి

ముస్తాబాద్ ప్రభాత వార్త



: ట్రాక్టర్ దూసుకెళ్లి పొలములో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామములో చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పోతుగల్ గ్రామ శివారులో గల రాములవారి గుడి వెనుక ఇటుక లోడ్ ఖాళీ చేసి వస్తుండగా ట్రాక్టర్ పొలములో పడి ఒరిస్సా రాష్ట్రానికి చెందిన నలుగురు వ్యక్తుల్లో నందు కుమార్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, మరోకరి పరిస్థితి విషమంగా ఉంది.మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.సమాచారాన్ని అందుకున్న అంబులెన్స్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని ట్రాక్టర్ కింద పడ్డవారిని తీసి ఆసుపత్రికి తరలించారు.ఈఘటన పై ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.

## ఉన్నత లక్ష్యసాధనకు పేదరికం అడ్డు కాదు

ధర్మసాగర్, మార్చి 7 (ప్రభాతవార్త):



ఉన్నత లక్ష్యాలను సాధించడంలో పేదరికం ఏ మాత్రం అడ్డు కాదని, పట్టుదలతో ముందుకు సాగితే విజయాన్ని సాధించవచ్చని వంశీ రెడ్డి ఫౌండేషన్ డైరెక్టర్ కె. మురళీధర్ రెడ్డి తెలిపారు. వేలేరు తెలంగాణ గురుకుల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు రూ.50 వేల విలువైన ఎగ్జామ్ మెటీరియల్ మరియు పోటీ పరీక్షల పుస్తకాలను గ్రంథాలయానికి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందిస్తే వారు మట్టిలో మాణిక్యాలుగా వెలుగుతారని అన్నారు. పేద విద్యార్థులకు మెడికల్, ఇంజనీరింగ్ వంటి ఉన్నత విద్యలో ఆర్థిక సహాయం అందించేందుకు తమ సంస్థ సిద్ధంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రౌతు అజయ్ కుమార్ అధ్యక్షత వహించగా, ధర్మసాగర్ కళాశాల ప్రిన్సిపాల్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు అందించిన పుస్తకాలను సద్వినియోగం చేసుకుని పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో వంశీ రెడ్డి ఫౌండేషన్ ప్రతినిధుల పాల్గొన్నారు